నేటి దినపత్రిక

# సూర్య

17 వ వసంతంలోకి

వైయస్సార్ కడప జిల్లా / అన్నమయ్య జిల్లా

గురువారం 18 జనవరి 2024 : పేజీలు 10




# సుపరిపాలనకు స్ఫూర్తి శ్రీకృష్ణదేవరాయలు

## -శ్రీకృష్ణదేవరాయలు జయంతి వేడుకల్లో ఎంపీ అవినాష్ రెడ్డి



**పులివెందుల మేజర్ న్యూస్:** సుపరిపాలనకు శ్రీకృష్ణదేవరాయల పరిపాలన విధానాలే నేటి నాయకులకు స్ఫూర్తిదాయకమని ఆనాటి విధానాలను అమలుపరుస్తూ జగనన్న ప్రభుత్వం ప్రజలందరి ఆశీస్సులను పొందడం జరుగుతుందని జిల్లా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం శ్రీకృష్ణదేవరాయల జయంతి సందర్భంగా పులివెందుల లోని పాత పంచాయతీ ఆఫీస్ వద్ద గల ఆయన విగ్రహానికి పులివెందుల కాపు సంఘ నాయకులతో కలిసి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ శ్రీకృష్ణదేవరాయలు ముందు చూపుతో

మిగతా 2లో




వివరాలు 2లో

# అప్రోచ్ రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే, కలెక్టర్

# కాంగ్రెస్ పార్టీ గూటికి సునీత!



**పులివెందుల మేజర్ న్యూస్:** ఏపీలో వైసీపీ చీఫ్, సీఎం జగన్‌కు మరో చెల్లెలు షాక్ ఇవ్వబోతోంది. జగన్ సోదరి, వైయస్ వివేకానందరెడ్డి కుమార్తె డాక్టర్ నర్రెడ్డి సునీత రెడ్డి ప్రత్యక్ష రాజకీయాలు అడుగు పెడుతున్నారు. ఆమె త్వరలో కాంగ్రెస్‌లో చేరబోతున్నారు. షర్మిల పీసీసీ అధ్యక్షురాలుగా ఏపీలో చక్రం తిప్పబోతున్న సమయంలో సునీత కూడా కాంగ్రెస్‌లో జాయిన్ అవ్వాలనుకోవడం రాజకీవర్గాల్లో సంచలనం సృష్టిస్తోంది. వైఎస్ వివేకానంద రెడ్డి హత్య తరువాత ఆమె కుమార్తె సునీతారెడ్డి యాక్టివ్‌అయ్యారు. వివేకా హత్య కేసులో సీబీఐ విచారణకు కీలకమైన సమాచారం ఇచ్చారు.అంతేకాదు కోర్టుల్లో కేసుల్లో కూడా సునీత ఇంప్లీడ్ అయ్యారు. తన తండ్రిని చంపిన వారికి శిక్షపడాలని న్యాయ పోరాటం చేస్తున్నారు. ఇప్పుడు ఏపీలో ప్రత్యక్ష రాజకీయా ల్లోకి సునీత అడుగు పెట్టబోతున్నారు.

మిగతా 2లో

# గడికోట ప్రజల కళ సాకారమైన వేళ

## -గడికోట మాండవ్య నదిలో 14 కోట్లతో హై లెవెల్ వంతెనకు శంకుస్థాపన

**అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజకవర్గ వీరబల్లి మండలంలోని గడికోట గ్రామంలో గత కొంతకాలంగా బ్రిడ్జిలేక ఆ గ్రామ ప్రజలు నానా అవస్థలు ఎదుర్కొనే వారిని ప్రస్తుతం ప్రభుత్వం ఆ నదిలో సుమారు 14 కోట్ల రూపాయలు వెచ్చించి హైలెవెల్ బ్రిడ్జి నిర్మించేందుకుగాను బుధవారం రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమర్నాథరెడ్డి మరియు మాజీ జస్టిస్ సివి నాగార్జున రెడ్డిలు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గడికోట గ్రామ ప్రజలు వర్షాకాలంలో చాలా ఇబ్బందులు ఎదుర్కొనే వారిని పలుమార్లు వర్షాలు పడినప్పుడు రైతులు వ్యవసాయ సామాగ్రి తీసుకొనిపోయేందుకు ఇబ్బంది కావడమే కాకుండా విద్యార్థులకు కూడా పాఠశాలకు వెళ్లేందుకు ఇబ్బందికరంగానే ఉండేదని ఆ గ్రామ ప్రజలు పలుమార్లు తమ దృష్టికి తేవడంతో ప్రభుత్వం దృష్టికి సంబంధించిన తీసుకెళ్లి ఉన్నతాధికారులకు మొర పెట్టుకున్న ప్రయోజనం లేక పోవడం తో ప్రస్తుతం అదే గ్రామంలో ఉన్న మాజీ జస్టిస్ సివి



మిగతా 2లో






## ఘనంగా గొబ్బెమ్మ అమ్మవారి ఊరేగింపు

**సిద్దవటం మేజర్ న్యూస్:** సిద్దవటం మండలంలోని పలుగ్రామాల్లో కనుమ పండుగ సందర్భంగా మంగళవారం రాత్రి గొబ్బెమ్మ అమ్మవారిని ఊరేగింపు కార్యక్రమాన్ని మహిళలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలకేంద్రమైన సిద్దవటంలో గొబ్బెమ్మ అమ్మవారి ఊరేగింపులో స్థానిక మహిళలు, యువత, పెద్ద సంఖ్యలో పాల్గొని గొబ్బెమ్మ పాటలను పాడారు. ఈ పండుగ రోజున మహిళలు ముగ్గులు వేసి ముగ్గులో గొబ్బెమ్మను పెట్టి పసుపు, కుంకుమతో అలంకరించామన్నారు. ముగ్గులో పెట్టే గొబ్బెమ్మను గోదాదేవిగా పూజించామన్నారు. ముగ్గులు, గొబ్బెమ్మలు రెండు లక్ష్మీదేవికి చాలా ఇష్టమైనవన్నారు. పండుగ రోజుల్లో ముగ్గు మధ్యలో గొబ్బెమ్మను పెడితే ఇంట్లోకి లక్ష్మీదేవిని ఆహ్వానించి నట్లేనని మహిళల్లో విశ్వాసమున్నట్లు స్థానిక మహిళలు తెలిపారు.

## నిమ్మనపల్లిలో పర్యటించిన వైసీపీ ఇంఛార్జ్ నిషార్



**నిమ్మనపల్లె మేజర్ న్యూస్:** మదనపల్లి వైసీపీ నియోజకవర్గ ఇంఛార్జ్, ఎమ్మెల్యే అభ్యర్థి నిషార్ అహ్మద్ బుధవారం నిమ్మనపల్లిలో పర్యటించారు. వైసీపీ మాజీ నేతలతో పాటు, సర్పంచులు ఎంపీటీసీలు, ఎంపీపీ, జెడ్పిటీసీ, మండల కన్వీనర్లను కలసి పేరుపేరునా పలకరించారు. వచ్చే ఎన్నికల్లో పార్టీ గెలుపుకు కృషిచేయాలని పిలుపుని చ్చారు. బండ్లపై, పిట్టవాండ్లపల్లి, రెడ్డివారిపల్లి, పెనుగొండలో ఇండ్ల గ్రామంలోని నేతలు నిషార్ అహమ్మద్ను కలిసిన వారిలో ఉన్నారు.

## గ్రామీణ ప్రాంతం క్రీడల్లో క్రీడాకారుల ప్రతిభకు గుర్తింపు



**రామాపురం, మేజర్‌న్యూస్:** గ్రామీణ ప్రాంతంలో క్రీడలు క్రీడాకారుల ప్రతిభకు గుర్తింపు లభిస్తుందని రాయచోటి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ ఆర్ రమేష్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం రామపురం మండలం రాచపల్లి పంచాయతీ గంగనేరు కోటర్స్ సమీపంలో లో టిడిపి యువత ఆధ్వర్యంలో నిర్వహించిన ఫ్రిన్స్ 11 క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఆయన హాజరయ్యారు. ప్రిన్స్ 11 క్రికెట్ టోర్నమెంట్ ఫైనలో విన్నర్స్‌గా రాచపల్లి వడ్డేపల్లి చెందిన క్రీడాకారులు గెలుపొందారు. రన్నర్స్‌గా అదే గ్రామానికి చెందిన క్రీడాకారులు నిలిచారు. ఈక్రికెట్ టోర్నమెంట్‌కు లక్కిరెడ్డిపల్లి. రామాపురం. వీరబల్లి. మండలాలు చెందిన యూత్ క్రీడల్లో పాల్గొన్నారు .ఇందులో మొదటి బహుమతి కింద రూ 30.126 రూపాయలు రెండో బహుమతికి రూ 20116 రూపాయలు నగదును మరియు ప్రైజులు కూడా ఆయన అందించారు. ఈ సందర్భంగా ఆయన క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత క్రీడాకారుల్లో ప్రతిభ చాటుకునేందుకు ఇలాంటి టోర్నమెంటులు చక్కటి అవకాశమని అని తెలిపారు. క్రీడల్లో తో మానసిక శారీరక ఉత్సాహం కలుగుతుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో రాచపల్లె గ్రామం టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రా కదలి రా సభను జయప్రదం చేయనున్నాం

### - మాజీ ఎమ్మెల్యే వరద

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** రా కదలి రా సభను జయప్రదం చేయనున్నామని మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక అభ్యాస్ జూనియర్ కళాశాల నందు పలువురు టిడిపి నాయకులు, వరద అభిమానులు, ముఖ్య కార్యకర్తలతో ఆయన సమావేశం ఏర్పాటు చేసుకుని వారి అభిప్రాయాలను తెలుసుకొని చర్చించారు. ఈ నెల 19వ తేది శు క్రవారం జిల్లా లోని కమలాపురం నియోజకవర్గ కేంద్రమైన కమలాపురంలో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరగనున్న 'రా కదలి రా' కార్యక్రమానికి ప్రొద్దుటూరు నుండి 7000 మందితో హాజరవుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామిరెడ్డి, పలువురు మాజీ కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు, గ్రామ వార్డు స్థాయి టిడిపి నాయకులు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.



## షర్మిల సారధ్యంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం

### -పొట్టిపాటి చంద్రశేఖర్ రెడ్డి



**చెన్నూరు,మేజర్ న్యూస్:** దివంగత నేత వై.యస్ రాజశేఖర్ రెడ్డి తనయురాలు వైఎస్ షర్మిల కాంగ్రెస్ పార్టీలోకి వచ్చి పీసీసీ పగ్గాలు చేపట్టడంతో కాంగ్రెస్ పార్టీకి ఆంధ్రప్రదేశ్ లో పూర్వ వైభవం వస్తుందని అందుకు అందరం కృషి చేస్తామని కమలాపురం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పొట్టి పాటి చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం చెన్నూరులో ఆయన విలేకరులతో మాట్లాడుతూ వై.యస్ రాజశేఖర్ రెడ్డి పిసిసి పగ్గాలు చేపట్టినప్పటికీ రాష్ట్రంలో కాంగ్రెస్ హవా కొనసాగుతుందని పేర్కొన్నారు.అప్పుడు పాదయాత్ర చేపట్టి ముఖ్యమంత్రి అయ్యారని అలాగే ఆయన కుమార్తె వైఎస్ షర్మిల రెడ్డి కూడా కాంగ్రెస్ పగ్గాలు చేపట్టి సందర్భంగా ఆయన హర్షం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీ నుంచి ఇతర పార్టీలకు వెళ్లిన సీనియర్ నాయకులు అందరూ మరల కాంగ్రెస్ పార్టీలోకి వస్తారని పార్టీకి పూర్వవైభవం వస్తుందని అందుకోసం ప్రతి ఒక్కరం శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని పేర్కొన్నారు.రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని షర్మిల రాక ఎంతో అవసరమన్నారు.రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం రావడం తధ్యమని ఆయన ఆశాభవాన్ని వ్యక్తం చేశారు.

## సుపరిపాలనకు స్ఫూర్తి శ్రీకృష్ణదేవరాయలు



**(మొదటి పేజీ తరువాయి)** ఆయన అనుసరించినటువంటి విధానాలు నేటి తరం నాయకులకు స్ఫూర్తిదాయకమని వాటిలో భాగంగా నాడు ఆలయాల మరియు చెరువుల నిర్మాణాలు ఎంతో నాణ్యతతో కూడుకొని నేటికీ నాటి పరిపాలనకు దర్పణం పడుతున్నాయ న్నారు వారి ఆలోచనలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అనుసరిస్తూ ఆంధ్ర రాష్ట్ర ప్రజల అభ్యున్నతికి అవసరమైన సంక్షేమ పథకాలు మరియు అభివృద్ధిని అమలుపరుస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంచార్జి వైయస్ మనోహర్ రెడ్డి, తోండూర్ మండల ఇంచార్జ్ వైయస్ మధుసూదన్, చైర్మన్ వరప్రసాద్, సివిల్ సప్లై డైరెక్టర్ గంగాధర్ రెడ్డి, బలిజ సంఘ అధ్యక్షుడు గూడూరు ప్రసాద్ మరియు కాపు సంఘ నాయకులు కడియాల లక్ష్మీనారాయణ, ఆయిల్ మిల్ శ్రీరాములు, సోపాల వీర, రవి, వెంకటసుబ్బయ్య ఆంజనేయులు మరియు ఇతర కౌన్సిలర్స్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ గూటికి సునీత!

**(మొదటి పేజీ తరువాయి)** వైఎస్ జగన్‌కు అపోజిట్‌గా కాంగ్రెస్ పార్టీలో చేరబోతు న్నారు. ఇప్పటికే సోదరి షర్మిల ఏపీ పీసీసీ పగ్గాలు చేపట్టడంతో తానుకూడా ఆ పార్టీ లోనే జాయిన్ అవ్వాలని సునీత నిర్ణయిం చారు. అంతేకాదు పార్టీ ఆదేశిస్తే కడప ఎంపీ???లేదంటే పులివెందుల ఎమ్మెల్యే??? అభ్యర్థిగా పోటీచేయాలని సునీత నిర్ణయిం చుకున్నట్లు తెలుస్తుంది.

## విజయవంతంగా రక్తదాన శిబిరం

**సుండుపల్లి మేజర్ న్యూస్:** సుండుపల్లి మండ ల కేంద్రం తిమ్మసముద్రం శివాలయం నం దు సంఘసేవకులు రమేష్‌కత్తి, డా. సయ్యద్ అహ్మద్‌ల ఆధ్వర్యంలో రక్తదాన శిభిరం ఏర్పాటుచేయడం జరిగింది. 30 మంది యువకులువచ్చి రక్తదానం చేశారని నిర్వాహ కులు రమేష్ కత్తి, డా.సయ్యద్ అహ్మద్‌లు తెలిపారు. ముజీబుర్ర హ్మాన్, రమేష్ కత్తి, వేణు కత్తి, ఈశ్వరయ్య కత్తి, వీణకత్తి, అశోక్ కత్తి,ముబారక్,మన్సూర్,యోగేంద్ర, ఇంతి యాజ్, నవీన్, ఆంజనేయులు, భార్గవ్, భరత్, పవన్, నారాయణ రెడ్డి, దీపా బ్లడ్ బ్యాంక్ సిబ్బంది,వెంకటేష్,నరేష్ పాల్గొన్నారు.




## వైయస్సార్ క్రికెట్ స్టేడియం, ఎంఐజి లేఔట్లకు అప్రోచ్ రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే. కలెక్టర్



**అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్:** రాయచోటి మండలం, నక్కవాండ్ల పల్లెలో నూతనంగా నిర్మించిన వైయస్సార్ క్రికెట్ స్టేడియం కు మరియు దిగువ అబ్బవరం లో గల ఎంఐజి లేఔట్లకు అప్రోచ్ రోడ్లను శాసనసభ వ్యవహారాల సమన్వయకర్త మరియు స్థానిక ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి, జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా శాసనసభ వ్యవహారాల సమన్వయకర్త మరియు రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటిలో నూతనంగా నిర్మించిన వైయస్సార్ క్రికెట్ స్టేడియంకు ఎంతో అవసరమైన అప్రోచ్ రోడ్డును మరియు దిగువ అబ్బవరంలోగల ఎంఐజి లేఔట్ కు అవసరమైన అప్రోచ్ రోడ్డును త్వరగా పూర్తిచేసి ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఎమ్ఐజి లేఔట్‌లో అవసరమైన మౌలిక సదుపాయాలు త్వరగా పూర్తిచేయాలని, లేఅవుట్‌లో నిర్మించుకునే ఇళ్లకు ఎటువంటి ఇబ్బందులులేకుండా చూసేలా చర్యలుతీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ మాట్లాడుతూ వైయస్సార్ క్రికెట్ స్టేడియంని చేరుకోవడానికి ఎంతో అవసరమైన అప్రోచ్ రోడ్డును ఆర్ అండ్ బి అధికారులు త్వరగా పూర్తి చేశారని తెలిపారు. 119 లక్షలతో దాదాపు 750 మీటర్ల అప్రోచ్ రోడ్డు క్రికెట్ స్టేడియం ను చేరుకోవడానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. అలాగే సాయి ఇంజనీరింగ్ కాలేజీ వెనుక వైపు నుండి 2.9 కిలోమీటర్ల పొడవుతో 970 లక్షలతో నిర్మించిన అప్రోచ్ రోడ్డు దిగువ అబ్బవరంలోగల ఎంఐజి లేఅవుట్ ను చేరుకోవడానికి సులభతరం చేస్తుందన్నారు. ఎమ్ఐ జి లేఔట్ లో మౌలిక సదుపాయాలను త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ ఫయాజ్ భాష, మునిసిపల్ కమిషనర్ గంగా ప్రసాద్, కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ వైస్ చైర్మన్ నందన్, ఆర్ అండ్ బి అధికారులు, వివిధ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## అందుల లిపిప్రదాత లూయీ బ్రెయిలీ విగ్రహం ఏర్పాటు చేయాలి

### -వైఎస్ మనోహరరెడ్డికి దివ్యాంగుల వినతి



**పులివెందుల మేజర్ న్యూస్:** ఆరుచుక్కలతో స్పర్శ ద్వారా చదివే చుక్కలలిపిని కనుక్కొని, చూపులేని దివ్యాంగుల జీవితాలలో వెలుగులు ప్రసాదించిన మహనీయుడు లూయీ బ్రెయిలీ విగ్రహాన్ని పులివెందుల పట్టణంలో ఒక ప్రధానకూడలిలో ఏర్పాటు చేయాలని ఏపీ దివ్యాంగుల నెట్ వర్క్ రాష్ట్రఅధ్యక్షులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి ఆధ్వర్యంలో వికలాంగులు మున్సిపల్ ఇంచార్జి వైయస్ మనోహర్‌రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ పులివెందుల పట్టణంలో మోడల్ సిటీ తరహా లో రోడ్ల విస్తరణ కార్యక్రమాలు, కొత్త సర్కిళ్ళు ఏర్పాటు చేస్తున్న సందర్భంగా, ఏదైనా ఒక కూడలిలో వికలాంగుల స్ఫూర్తిప్రదాత లూయీ బ్రెయిలీ విగ్రహాన్ని ఏర్పాటుచేస్తే, భావితరాలకు ఆయన అంధులకు చేసిన సేవలను అందరూ గుర్తుంచుకొని, స్మరించుకునేందుకు అవకాశం ఉంటుందని, తద్వారా నేటి విద్యార్థులు, యువత వికలాంగులకు, అందులకు,అనాధలకు చేయూతనందించేందుకు, వారిలో సేవాతత్పరతను పెంపొందించేందుకు ఆస్కారం ఉంటుందని, పులివెందుల పట్టణంలో ఏర్పాటుచేసే లూయీ బ్రెయిలీ విగ్రహం రాష్ట్రానికే ఆదర్శంగా నిలవాలని, గతంలో ఫ్యాక్షన్‌కు మారుపేరైన పులివెందుల, నేడు సేవకు మారుపేరుగా నిలిచిందని చెప్పేందుకు లూయి బ్రెయిలీ, హెలెన్ కెల్లర్, అంధకవి శూరదాసు, స్టీఫెన్ హ్యాకింగ్, విశ్వమాత మదర్ థేరిస్సా లాంటి మహనీయుల విగ్రహాలను ఏర్పాటుచేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని వారు పేర్కొన్నారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన వైయస్ మనోహర్ రెడ్డి ప్రభుత్వానికి నివేదిక పంపి తప్పకుండా త్వరలో పులివెందుల పట్టణంలోని ఒక కూడలిలో బ్రెయిలీ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని వారికి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఏపీ దివ్యాంగుల నెట్ వర్క్ రాష్ట్రఅధ్యక్షులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, కార్యదర్శి ఆర్. వెంకటసుబ్బయ్య, సంయుక్త కార్యదర్శి సునీల్, కార్యవర్గసభ్యులు చంద్రఓబులరెడ్డి, బాబు, సిద్ధారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేను సైతం బరిలో ఉన్నా...ముత్యాల పార్థసారథి



**పోరుమామిళ్ల మేజర్ న్యూస్:** పోరుమామిళ్ల మండలం చిన్న ఎర్రసాల కు చెందిన ముత్యాల పార్థసారథి టిడిపి అభ్యర్థులు జాబితాలో నేను సైతం ఉన్నానంటూ ఆయన స్వగృహంలో విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు.బద్వేల్ నియోజకవర్గం టిడిపి అభ్యర్థిగా నాకు గుర్తించి అధిష్టానం తన పేరును ఆదేశించాలని ముత్యాల పార్థసారథి కోరారు.పార్టీ కోసం గత 15 సంవత్సరాల నుండి తనవంతు కష్టపడి పార్టీబలోపేతానికి ఎన్నోత్యాగాలు చేయడం జరిగిందన్నారు. బద్వేల్ నియోజవర్గం లో బంధుత్వం కలిగిన ఏకైక దళిత రాజకీయ కుటుంబం అని ఆయన తెలిపారు. గతంలో మాజీ శాసన సభ్యురాలు విజయమ్మ, రితేష్ రెడ్డి తన పేరును అధిష్టానం దృష్టికి తీసుకెళ్లారని పార్థసారథి పేర్కొన్నారు. జరగబోవు 2024 ఎన్నికలలో అధిష్టానం తన పేరు ఆదేశిస్తే గెలుపు తమదేనని ధీమా వ్యక్తం చేశారు. అలా చేయకుండా రోషన్నను అభ్యర్థిగా ప్రకటిస్తే ఈ నియోజకవర్గంలో పార్టీ మూడు వర్గాలుగా చీలిపోయి పార్టీకి ఎక్కువ శాతం నష్టం వాటిల్లుతుందని ఆయన చెప్పడం జరిగింది. ప్రతిసారి అభ్యర్థులను మారుస్తూ ,పట్టులేని ఉద్యోగాలు చేసుకునే క్రొత్త వారిని ఈ నియోజకవర్గంలో పరిచయం చేస్తే పార్టీకి తీవ్ర నష్టం కలుగుతుందన్నారు.2019లో కుల ప్రాతి పదికన మాదిగ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి టిడిపి అభ్యర్థిగా డాక్టర్ ఓబులాపురం రాజశేఖర్ ను ప్రకటించడం జరిగిందన్నారు. 2024లో మాల సామాజిక వర్గానికి చెందిన తన పేరును బద్వేల్ నియోజకవర్గ అభ్యర్థిగా అధిష్టానం ప్రకటించాలని ముత్యాల పార్థసారథి కోరారు.

## సబ్ స్టేషన్ ఎదుట టిడిపి నాయకుల ధర్నా

**నిమ్మనపల్లె,మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలోని నిమ్మనపల్లి మండల విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట బుధవారం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా రాజంపేట తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ మాట్లాడుతూ విద్యుత్ శాఖలో అవినీతి ఎక్కువైపోయిందని,రైతులకు ట్రాన్స్ ఫార్మర్లు సక్రమంగా ఇవ్వడం లేదని,వరుస క్రమంలో ఇవ్వకుండా,అదనంగా డబ్బులు చెల్లించిన వారికి ట్రాన్స్ ఫార్మర్లు ఇస్తున్నారని ఆరోపించారు.సమయపాలన లేకుండా విద్యుత్ సరఫరా చేస్తున్నారని,దీంతో రైతులు చాలా నష్టపోతున్నారన్నారు.కరెంట్ ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో,తెలియని పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు.గతంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా పనిచేసినప్పుడు సక్రమంగా కరెంటు ఇచ్చే వారిని పవర్ పర్చేస్ అగ్రిమెంట్లను రద్దు పరచడం ద్వారా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పెద్ద తప్పు చేసిందని యూనిట్ కరెంటు నాలుగున్నర రూపాయలకు ఇచ్చేదాన్ని ఈరోజు 11 రూపాయలకు కొంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.వరుస క్రమంలో ట్రాన్స్ ఫార్మర్లు రైతులకు అందజేయాలని టిడిపి నాయకులతో కలిసి విద్యుత్ స్టేషన్ ముందు నినాదాలు చేశారు.అనంతరం విద్యుత్ శాఖ అధికారులకు వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో రాటకొండ మధుబాబు,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జోళపాలెం భవాని ప్రసాద్,కవరకుంట్ల రత్నరెడ్డి,సర్పంచ్ లక్ష్మన్న,మాజీ మండలాధ్యక్షుడు రాజన్న,మేసా రామ కృష్ణ,తవళం సర్పంచ్ రెడ్డప్ప, పతి,మాజీ మండల ఉపాధ్య క్షులు రమణ, చినబాబు, లక్ష్మన్న తదితరులు పాల్గొ న్నారు.



## అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు

### - సిఐ చాంద్ బాషా



**వేంపల్లె మేజర్ న్యూస్:** అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని వేంపల్లె సీఐ చాంద్ బాషా హెచ్చరించారు. బుధవారం ఆయనతో పాటు ఎస్సై తిరుపాల్ నాయక్, సిబ్బంది కలిసి మట్కా,జూదం ఆడుతున్న వారిపై దాడులు నిర్వహించారు. అనంతరం వారి వద్ద ఉన్న నగదును స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. స్థానిక చింతలమడుగుపల్లి క్రాస్ రోడ్డు వద్ద మట్కా నిర్వహిస్తున్న 5 మందిని, రూ. 44 వేలు నగదు, అలాగే రాజీవ్ నగర్ కాలనీలో జూదం ఆడుతున్న 6 మందిని, వారి వద్ద ఉన్న నగదు రూ.5.500 లను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు వివరాలు వెల్లడించారు. అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని లేకుంటే చట్ట ప్రకారం చర్యలు తప్పవని, ఎలాంటి వారినైన ఉపేక్షించే ప్రసక్తే లేదని సిఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై రమణమూర్తి, కానిస్టేబుళ్లు కిరణ్, మహేష్ పాల్గొన్నారు.

## ఆత్మహత్య చేసుకుబోయిన వ్యక్తిని కాపాడిన పోలీసులు



**వల్లూరు మేజర్ న్యూస్:** మండల పరిధిలోని కుమారునిపల్లి గ్రామానికి చెందిన బండారు రవి 45 అనే వ్యక్తి ప్రాణాలు కాపాడిన పోలీసులు హెడ్ కానిస్టేబుల్ ఓబుల్ రెడ్డి, కానిస్టేబుల్ ప్రసాద్ రాజ్ లు, పోలీసులు ఇచ్చిన వివరాల మేరకు వల్లూరు మండలం కుమారనిపల్లి గ్రామంలో నివాసం ఉంటున్న బండారు రవి అనే వ్యక్తి కుటుంబంలో సమస్యల కారణంగా మండల పరిధిలోని గంగాయపల్లి రైల్వే స్టేషన్ సమీపాన రైల్వే ట్రాక్ పైన ఆత్మహత్య చేసుకోబోయిన వ్యక్తిని రైల్వే సిబ్బంది చూసి వల్లూరు పోలీస్ స్టేషన్ కు తెలపడంతో, ఇంచార్జ్ ఎస్ఐ హృషికేశవరెడ్డి ఆదేశానుసారంగా వెంటనే వెళ్లి ఆత్మహత్య చేసుకోబోయే వ్యక్తిని తీసుకొని వచ్చి కౌన్సిలింగ్ ఇచ్చి వారి కుటుంబ సభ్యులకు అప్పగించారు..

## రోడ్డు ప్రమాద బాధితుడి మృతి



**కమలాపురం మేజర్ న్యూస్:** కమలాపురం మండలం రామచంద్రపురం గ్రామానికి చెందిన దారా రాజశేఖర్ 32 గత ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొంది ఇంటికి వచ్చిన నేపథ్యంలో మంగళవారం ఉదయం అకస్మాత్తుగా ఊపిరిఆడక ఛాతీలో నొప్పిగ ఉన్నట్లు తెలపడంతో వెంటనే ఆసుపత్రికి తీసుకవెల్లగా వైద్యులు పరిశీలించి మార్గమధ్యలోనే మృతి చెందినట్లు తెలిపారు.కాగా మృతునికి భార్య, ఇద్దరు చిన్నపిల్లలు ఉన్నారు. మృతుడు రాజశేఖర్ గతంలో ప్రైవేట్ పాటశాలలో మాజీ వ్యాయామ ఉపాధ్యాయుడు గా పనిచేసి ఇప్పుడు ధన్వంతరి బేకరి నిర్వహిస్తూ జీవనం సాగిస్తు ఉండేవాడని తెలిపిన గ్రామస్తులు.

## వాహనాల తనిఖీలో రూ.7,50,000 నగదు స్వాధీనం



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** ఆధారాలు లేని 7,50,000 రూపాయలు నగదు స్వాధీనం చేసుకున్నామని త్రీ టౌన్ సిఐ వెంకట రమణ తెలిపారు. బుధవారం ఈ విషయమై ఆయన మాట్లాడుతూ టౌన్ లో వెహికల్స్ చెకింగ్ చేస్తుండగా బైక్ మీద పోతున్న ఒక వ్యక్తి దగ్గర ఆపి చెక్ చేయగా అతని వద్ద 7,50,000 రూపాయలు నగదు వున్నదని, ఆ నగదు కు సంబందించిన ట్రాన్సాక్షన్స్ డీటైల్స్ అడుగగా సరిగా చెప్పలేనందున, ఆ నగదు సీజ్ చేయడం జరిగిందని వివరించారు. ఆ నగదు ను ఇన్ కం ట్యాక్స్ డిపార్ట్మెంట్ కి హ్యాండెడ్ ఓవర్ చేయబడునని తెలిపారు.

## భార్యపై భర్త కొడవలితో దాడి చేసి హత్యాయత్నం

**మదనపల్లి క్రైమ్ మేజర్ న్యూస్ :** భార్యపై భర్త కొడవలితో దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడ్డ సంఘటన బుధవారం సాయంత్రం మదనపల్లిలో తీవ్ర కలకలం రేపింది. ఇందుకు సంబంధించి వివరాలు.. చౌడేపల్లికి చెందిన నగేష్ 8 ఏళ్ల క్రితం మదనపల్లి కొత్త ఇండ్లలో ఉంటున్న హేమలతను ప్రేమ వివాహం చేసుకున్నాడు. వీరికి ఇద్దరు సంతానం. హేమలత మదనపల్లి పట్టణంలోని సిటీఎం రోడ్డు లోని ప్రసాద్ ఇఎన్ టి ఆసుపత్రిలో నర్సుగా పనిచేస్తుంది. ఆసుపత్రికి వచ్చి పోతున్న సమయంలో భార్య మరొకరితో మాట్లాడుతోందని అనుమానం పెంచుకున్న భర్త నగేష్ సంసారంలో చిచ్చు రేగింది. సజావుగా సాగిన వీరి సంసారంలో భార్యపై భర్త అనుమానం పెంచుకొని తరుసు గొడవలకు పడుతూ వస్తున్నారు. ఈ క్రమంలో బుధవారం సాయంత్రం నగేష్ తన భార్య పని చేస్తున్న ఆసుపత్రి వద్దకు చేరుకుని అక్కడే కొడవలితో భార్యపై దాడి చేసి అత్యాయత్నానికి పాల్పడ్డాడు. బాధితురాలు కేకలు విని స్థానికులు అడ్డుకున్నారు. అపసమారక స్థితికి చేరుకున్న బాధ్యతలని వెంటనే జిల్లా ఆస్పత్రికి తరలించి వైద్య చికితలు అందిసు న్నారు. సమాచారం అందుకున్న మదనపల్లి డిఎస్పీకేసప్ప సిఐ వలి బసు, ఎస్సైలు వెంకటసుబ్బయ్య తదితరులు జిల్లా ఆసుపత్రికి చేరుకుని క్షతగాత్రురాలని పరిశీ లించి ఘటన గల కారణాలపై ఆరాతీసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా ఘట నకు కారణమైన బాధితురాలు భర్త నగేష్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.





## మాజీ నాయకుడికి..

## మాజీ ఎమ్మెల్యే పరామర్శ

**ములకలచెరువు, మేజర్ న్యూస్:** తంబళ్లపల్లె మాజీ ఎమ్మెల్యే ఏవి ప్రవీణ్ కుమార్ రెడ్డి బుధవారం నియోజకవర్గంలోని పిటిఎం మండలానికి చెందిన మాజీ జడ్పీటీసీ, ముల కలచెరువు మాజీ మార్కెట్ ఛైర్మన్ బూర్లపల్లి కృష్ణరెడ్డి అనారోగ్యంతో కర్ణాటక రాష్ట్రం బెంగళూరులోని సంజాన్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే ఆసుపత్రికి వెళ్లి పరామర్శించి సిబ్బందితో అతని ఆరోగ్యం పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం అక్కడే ఉన్న మాజీ సర్పంచ్ శ్రీనివాసులు మరియు వారి కుటుంబ సభ్యులకు ధైర్యం నింపారు. మాజీ ఎమ్మెల్యే వెంట పిఎన్ ప్రవీణ్, అమరనాథ్ రెడ్డి,పూస మోహన్ రెడ్డి,విశ్వనాధ్ రెడ్డి,చెరకు అమరనాథ్ రెడ్డి, సంపతికోట కిట్టన్న, బి కొత్తకోట చాను,శ్రీనివాసులు రెడ్డి, మొరుసుపల్లి కృష్ణారెడ్డి,బూర్లపల్లి సుధాకర్, షాకీర్, శంకర,షాబాజ్, మేకల శంకర్ రెడ్డి, ఇర్షాద్,బీరంగి సురేష్, గబ్బర్ శ్రీరాములు, బబ్లు, తదితరులు పాల్గొన్నారు.

## లింగాల మండల వ్యాప్తంగా కులగణన

**లింగాల మేజర్ న్యూస్:** లింగాల మండలం లోని కడప జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు క్యాస్ట్ సర్వే నిర్వహించాలని కలెక్టర్ ఉత్తర్వు లు జారీచేశారు అందువలన లింగాల మం డల వ్యాప్తంగా 19/1/2024 నుండి ప్రతి గ్రామ సచివాలయ సిబ్బంది, వాలంటరీలు ప్రతి ఇంటికి తిరిగి కుల గణన సర్వే చేస్తారు కావున ఎవరైనా క్యాస్ట్ సర్వే సంబంధిత ఇతర గ్రామాలకు వలస వెళ్లిన వారు కూడా ఆయా గ్రామాలకు వచ్చి క్యాస్ట్ సర్వేలో పాల్గొనవలసిందిగా కోరుచున్నారు. లింగాల మండలంలోని ఎంపీపీ, జడ్పిటిసి సర్పం చులు, ఎంపీటీసీలు, ఇతర నాయకులు, ఈ కార్యక్రమంలో పాల్గొని ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని ఎంపీడీవో సురేంద్రనాథ్ తెలిపారు.

## మదనపల్లి మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ గా జమున



**మదనపల్లి క్రైమ్ మేజర్ న్యూస్ :** మదనపల్లి మెడికల్ కళాశాల ప్రిన్సిపల్‌గా జామున బుధవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పనిచేస్తున్న డా.మురళీధర్ ఇం చార్జి ప్రిన్సిపాల్‌గా పనిచేసేవారు. రెగ్యు లర్ ప్రిన్సిపాల్‌గా జాముని బాధ్యతలు చేపట్టడంతో ఆయన ఇక్కడే ప్రొఫెసర్‌గా కొనసాగను న్నారు. ఈక్రమంలో నెల్లూరు వైద్య కళాశా లలో అనస్తీషియా ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న జాము న పదోన్నతిపై మదనపల్లి మెడికల్ కళాశాల రెగ్యులర్ ప్రిన్సిపల్‌గా బాధ్యతలు స్వీకరిం చారు. ఈ సందర్భంగా జమున మాట్లాడు తూ మెడికల్ కళాశాలలో మేడి కోలు, సిబ్బందిని కలుపుకుని వారి సహకారంతో కళాశాల అభివృద్ధికి కృషిచేస్తా నని తెలిపారు.

సూర్య
www.suryaa.com
గురువారం
18 జనవరి 2024

# కొలువుదీరిన నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ

## - చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన తట్టి శ్రీనివాసులు రెడ్డి

## - శుభాకాంక్షలు తెలిపిన పలువురు నాయకులు,అధికారులు



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా,మదనపల్లె వ్యవసాయ మార్కెట్ నూతన కమిటీ బుధవారం కొలువు దీరింది. మార్కెట్ కమిటీ చైర్మనుగా తట్టి శ్రీనివాసులు రెడ్డి,వైస్ చైర్మనుగా మన్నవరం రామచంద్ర వెంకటేష్ బాబులు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు,అధికారులు కలసి శాలువ,పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు.కొత్తగా ఏర్పాటు చేసిన మదనపల్లె వ్యవసాయ మార్కెట్ నూతన కమిటీలో గౌరవ చైర్మన్ గా మదనపల్లె ఎమ్మెల్యే ఎం.నవాజ్ బాషా,సభ్యులుగా బి.లక్ష్మీదేవి,ఎ.వి.అపర్ణ,సి.సుమ,సి.పి.రమణప్ప, సి.బయన్న,ఎన్.జయమ్మ,బి.శంకర్ నాయక్,మేకల రేణుక,జి.రెడ్డెమ్మ,రెడ్డిపల్లి ఆశా,షేక్ ప్యారేజన్,ఎస్.మాధవరెడ్డి (ఎస్పీ పెట్రోల్ బంక్),తిరుమలరెడ్డి గారి గంగుల్ రెడ్డి,మదనపల్లె పాక్స్ అధ్యక్షుడు,జిల్లా అగ్రి ట్రేడ్ అండ్ మార్కెటింగ్ అధికారి అన్నమయ్య జిల్లా,మదనపల్లె అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్,మదనపల్లె మున్సిపాలిటీ మున్సిపల్ చైర్ పర్సన్ తదితరులు సభ్యులుగా నామినేట్ చేయబడ్డారు.వీరు ఏడాది కాలంపాటు పదవిలో కొనసాగే ఇరవై మంది సభ్యులతో కూడిన కమిటీ మదనపల్లి టొమోటో మార్కెట్ యార్డ్ అభివృద్ధికిగాను సేవలు అందించనున్నారు.ఈ సందర్భంగా తట్టి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ మదనపల్లి టమోటో మార్కెట్ యార్డ్ అభివృద్ధికి శక్తివంచన లేకుండా సేవలు అందిస్తామని చెప్పారు.అలాగే ఎంపి,ఎమ్మెల్యేల సహకారంతో మెరుగైన సౌకర్యాల కల్పనకు కృషి చేయడంతోపాటు రైతులకు గిట్టుబాటు ధరలు అందేలా చూస్తామన్నారు.అలాగే త్వరలో మరిన్ని సౌకర్యాలను అందుబాటులోకి తెస్తామన్నారు.అనంతరం వైస్ చైర్మన్ అన్నవరం రామచంద్ర వెంకటేష్ మాట్లాడుతూ చైర్మన్ తట్టి శ్రీనివాసులు రెడ్డితో కలిసి వ్యవసాయ మార్కెట్ అన్న విధాల అభివృద్ధి చేస్తామన్నారు.ఇందులో భాగంగా మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ తట్టి శారధమ్మ,మార్కెట్ యార్డ్ కార్యదర్శి అభిలాష్,మునిసిపల్ కో-ఆప్షన్ మెంబర్ శారదా రెడ్డిలు నూతనంగా బాధ్యతలు చేపట్టిన చైర్మన్ మరియు వైస్ చైర్మన్లను సన్మానించారు.

# 22న ఓటర్ల తుది జాబితా ఆర్డీఓ శ్రీనివాసులు



**జమ్మలమడుగు మేజర్ న్యూస్:** 22న ఓటర్ల తుది జాబితా విడుదల చేయడం జరుగుతుం దని ఆర్డీవో శ్రీనివాసులు అన్నారు. ఆర్డీవో కార్యాలయం లో అన్ని రాజకీయ పార్టీలతో ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించారు 2023 డిసెం బర్ 9వ తేదీ వరకు నమోదైన పేర్లతో ఓటర్లు జాబితాను ఎన్నికల సంఘం విడుదల చేస్తున్నారు డిసెంబర్ 9 తర్వాత నమోదైన ఓట్లు అన్ని సప్లమెంటరీ జాబితాలో వస్తాయని అన్నారు ఇకనుంచి తొలగించడానికి అవకాశం ఉండదని ఆయన తెలిపారు.

# రా కదిలి రా..! బద్వేల్ పరిశీలికుడుగా బోనమల ఖాదర్‌వలి



**రాయచోటి, మేజర్ న్యూస్:** కడప జిల్లా పరిధిలోని నియో జకవర్గ కేంద్రం కమలా పురంలో ఈనెల19న జరిగే టిడిపి జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు, రా కదిలి రా.. బహిరంగ సభను విజయవంతం చేయడం గురించి టిడిపినేతలు రితేష్‌రెడ్డి, విజయమ్మతో బద్వేల్ నియోజకవర్గానికి పరిశీలకులుగా అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి టిడిపి పట్టణ అధ్యక్షుడు బోనమల ఖాదర్ వలిని నియమించారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుధవారం కమలాపురంలో పలువురి టీడీపీ ప్రముఖులతో కలిసి చంద్రబాబు బహిరంగ సభ ను విజయవంతం చేయుటకు చర్చించడం జరిగిందని ఖాదర్వల్లి చెప్పారు. కార్యక్రమానికి విజయవంతం చేస్తామని కార్యక్రమంలో టీడీపీ శ్రేణులు పాల్గొన్నారని ఆయన అన్నారు.



# రానున్నది తెదేపా ప్రభుత్వమే

## -శ్రీకృష్ణదేవరాయలకు ఘన నివాళులర్పించిన తెదేపా ఇన్చార్జ్ బీటెక్ రవి





**పులివెందుల మేజర్ న్యూస్:** నాటి ప్రజలకు జనరంజక పాలనను అందించిన ఘనత శ్రీకృష్ణదేవరాయలుదని మూడు నెలల అనంతరం ఆంధ్ర రాష్ట్రంలో రానున్న తెదేపా ప్రభుత్వంలో నాటి ఆదర్శ పాలనను అందించేందుకు చంద్రబాబు నాయుడు దృఢ సంకల్పంతో ఉన్నాడని పులివెందుల తెదేపా ఇంచార్జ్ బీటెక్ రవి పేర్కొన్నారు. బుధవారం శ్రీకృష్ణ దేవరాయల వర్ధంతిని పురస్కరించుకుని తెదేపా నాయకులు మరియు బలిజ సంఘం నాయకులతో కలిసి శ్రీకృష్ణదేవరాయ విగ్రహానికి పూలమాలు వేసి ఘన నివాళులర్పించి శ్రీకృష్ణదేవరాయల కాలంలో తెలుగు భాష అభ్యున్నతికి మరియు ప్రజల సంక్షేమానికి దోహద పడినటువంటి అంశాలను ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమాల్లో తెదేపా నియోజకవర్గ పరిశీలకులు బుక్కయ్య చౌదరి, బ్రాహ్మణపల్లి వెంకటరామిరెడ్డి, తూగుట్ల మధు, కొరియర్ ప్రసాద్ ,ఆకుల ప్రసాద్ మరియు ఇతర తెదేపా నాయకులు పాల్గొన్నారు.

# ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రజలు అధిక నగదు విషయంలో జాగ్రత్తగా వ్యవహరించాలి

## - ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రజలు అధిక నగదు కలిగి వుండే విషయంలో జాగ్రత్తగా వ్యవహరించాలని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ మరో రెండు నెలల్లో ఎన్నికలు రానున్నాయని, ఫిబ్రవరి చివరి లోపు ఎన్నికల కోడ్ వచ్చే సూచనలు వున్నాయని వివరించారు. ఈ నేపథ్యంలో ఎన్నికల కమిషన్ ఇప్పటికే వారి కార్యకలాపాలైన ఓటర్ల మార్పులు, చేర్పులు, తొలగింపు, పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, సమస్యాత్మక ప్రాంతాల గుర్తింపు తదితర కార్యక్రమాలు నిర్వహిస్తోం దని, ఈ తరుణంలో డబ్బు, మద్యం విషయంలో పలు కఠిన చర్యలు తప్పవని తెలియజేశారు. ఈ తరుణంలో ప్రజలు 50,000 మించిన నగదు కార్యకలాపాలు బ్యాంకుల ద్వారా గాని, లేదా సరైన ఆధారాలు కలిగి వుండి చేసుకోవాలని, 3కి మించిన మద్యం బాటిల్లు కలిగి వుండరాదని సూచించారు. నగదు రికార్డు లేకుండా అధిక మొత్తంలో కలిగి వుంటే తిరుపతి ఇన్ కం ట్యాక్స్ ఆఫీసు లో సరైన ఆధారాలు చూపి తిరిగి తెచ్చుకోవాల్సి వుంటుందని తెలిపారు. అంతేకాక లైసెన్స్ వెపన్స్ కూడా సంబంధిత పోలీసు స్టేషను లో అందించాలని వివరించారు. పోలీసులు కూడా ఎన్నికల కోడ్ రాక ముందే ప్రజలను ఇబ్బంది పెట్టడం సరికాదని సూచించారు. చంద్రబాబు నాయుడు పై ప్రజల సొమ్ము స్వాహా చేశారని అవినీతి నిరోధక శాఖ ద్వారా పెట్టిన కేసులలో ఆయన 17ఏ తనకు వర్తించదని తెలిపారని, ఈ విషయమై దేశ అత్యున్నత న్యాయస్థానం న్యాయమూర్తులు భిన్నాభిప్రాయాలను వ్యక్తం చేసినా, రిమాండ్ రిపోర్టును సహేతుకమని వ్యాఖ్యానించారని వివరించారు. సుప్రీం కోర్టు తీర్పును స్వాగతిస్తున్నామని, రానున్న రోజులలో చంద్రబాబు కోర్టుకు హాజరు కావడంతో పాటు శేష జీవితం జైలు లో గడపక తప్పదన్నారు.

# 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు పటిష్ట ఏర్పాట్లు చేయండి

## -కలెక్టర్ వి.విజయరామరాజు

**కడప, మేజర్‌న్యూస్:** 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు అధికారులను ఆదేశించారు.బుధవారం స్థానిక కలెక్టరేట్‌లోని స్పందనహాలు నందు 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణకు చేయాల్సిన ముందస్తు ఏర్పాట్లపై జాయింట్ కలెక్టర్ గణేష్ కుమార్, డిఆర్వో గంగాధర్ గౌడ్‌లతో కలసిఅన్నిశాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..ఈ నెల 26న స్థానిక పోలీసు పెరేడ్ గ్రౌండ్ లో నిర్వహించే వేడుకల్లో జెండా వందన కార్యక్రమానికి అవసరమైన అన్నిఏర్పాట్లను, వేదికను అందంగా అలంకరిం చాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమానికి హాజరయ్యే ప్రజాప్రతినిధులు, స్వాతంత్ర సమర యోధుల కుటుంబ సభ్యులు, ఇతర అతిథులను వేడుకలకు ప్రత్యేకంగా ఆహ్వానించాలని సంబందిత అధికారులను ఆదేశించారు.కార్యక్రమానికి హాజరైన వారికి తాగునీటిని సరఫరా, మొబైల్ టాయిలెట్లను ఏర్పాటు చేయాలని కడప మునిసిపల్ కమీషనర్ ను ఆదేశించారు.ప్రభుత్వం అమలు చేస్తున్న నవరత్నాల సంక్షేమ పథకాలు, అభివృద్ధికి సంబంధించి జిల్లాలో సాధించిన ప్రగతిని చాటిచెప్పేలా శకటాలు, ఎగ్జిబిషన్‌స్టాళ్ళను ఏర్పాటు చేయా లని డిఆర్డీఏ, డ్వామా, హార్టికల్చర్, ఏపీఎంఐపీ, జల వనరులశాఖ, వ్యవసాయము, ఎస్సీ కార్పొరేషన్, బీసీ కార్పొరేషన్, డియంహెచ్ఓ, ఆప్కో,చేనేత, తదితరశాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఉదయం పెరేడ్ మైదానంలో, సాంస్కృతిక కార్యాక్రమాల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను కన్నుల పండువగాసాగేలా సంసిద్ధం చేయాలని డీఈవోను ఆదేశించారు. పెరేడ్ మైదానంలో రంగు కాగితాలు, పూల అలంకరణతో శోభాయమానంగా తీర్చిదిద్దాలన్నారు. 108 వాహనాలను సిద్ధంగా ఉంచుకోవాలని డిఎంహెచ్ వో డా.నాగరాజు ను ఆదేశించారు. ముఖ్యంగా.. ఆయా శాఖల్లో విశిష్ట సేవలు అందించిన ఉత్తమ అధికారులు, సిబ్బంది, ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేయడానికి సంబంధిత ప్రతిపాదిత జాబితాను నిర్ణీత గడువు లోపు అందించాలని ఆదేశించారు. జాతీయ పతాక ఆవిష్కరణ, పోలీసుల మార్చి ఫాస్ట్‌లో ఎన్‌సిసి కేడెట్లను భాగస్వామ్యం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ కృష్ణారావు, కడప, జమ్మలమడుగు, పులివెందుల, బద్వేల్ ఆర్డీవోలు మధుసూదన్, శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, వెంకటరమణ, డ్వామా, డిఆర్డీఏ, ఐసీడీఎస్ పీడీలు యదుభూషన్ రెడ్డి, ఆనంద నాయక్, శ్రీలక్ష్మి, సమగ్ర శిక్ష పీవో ప్రభాకర్ రెడ్డి, సిపివో వెంకట రావు, పంచాయతీరాజ్ ఎస్ఈ శ్రీనివాస రెడ్డి, జడ్పి సీఈఓ సుధాకర్‌రెడ్డి, మైనారిటీ కార్పొరేషన్ ఈడీ బ్రహ్మయ్య, గృహనిర్మాణ శాఖ పీడి కృష్ణయ్య, ఎస్ సి కార్పొరేషన్ ఈడి వెంకట సుబ్బయ్య అన్ని శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంలో ఎంపీ అవినాష్ రెడ్డి



**పులివెందుల మేజర్ న్యూస్** : పులివెందుల పట్టణ పరిధిలో మరియు తొండూరు మండల పరిధిలో బుధవారం జిల్లా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి పలు అభివృద్ధిపనులకుప్రారంభోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా పులివెందులలోని మార్కెట్ యార్డులో అధునాతన సౌకర్యాలతో నిర్మించినటువంటి రైతు బజార్ను అనంతరం తొండూరు మండల పరిధిలోని మదూరు గ్రామంలో నిర్మించినటువంటి రైతు భరోసా కేంద్రం మరియు విలేజ్ క్లినిక్లను ఆయన ప్రారంభోత్సవాలు నిర్వహించారు ఈ సందర్భంగా ఎంపీ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో పేద ప్రజల ఆరోగ్యానికి రైతాంగానికి విశేష సేవలు అందించేచర్యల్లోభాగంగారైతు భరోసా కేంద్రాలను





విలేజ్ క్లినిక్లను నిర్మించి నేడు ప్రారంభోత్సవాలు నిర్వహించుకోవడం మంచి పరిణామమని రానున్న రోజుల్లోఇలాంటిసంక్షేమ పరంపర కొనసాగాలంటే జగనన్నకుమద్దతుగానిలవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో మార్కెట్యార్డ్చైర్మన్ చిన్నప్ప, తొండూరు మండల వైకాపా నాయకుడు మధుసూదన్ రెడ్డి ఇతర వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆనందోత్సవాల మధ్య 1995-96 బ్యాచ్ పూర్వ విద్యార్థుల, ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనం

- స్నేహం అద్భుతమైంది. నిజమైన మిత్రులకు మించిన ఆస్తి లేదు. స్నేహానికి ఎల్లలు లేవు. స్నేహమేరా జీవితం
- ఒక మంచి పుస్తకం వందమంది మిత్రులకు సమానం కానీ ఒక మంచి స్నేహితుడు ఒక గ్రంథాలయంతో సమానం
- మైదుకూరు జడ్పీ హైస్కూల్ పూర్వ విద్యార్థుల,ఉపాధ్యాయుల ఆత్మీయసమ్మేళనం - 28సంవత్సరాల తర్వాతస్నేహితులందరూ ఒకే చోట



**మైదుకూరు మేజర్ న్యూస్** : 28 సంవత్సరాల స్నేహం మళ్లీ ఒకటే చోటికి చేరింది స్నేహితుల కుటుంబ సభ్యులతో పిల్లలతో వివిధ వృత్తుల ఉద్యోగ బాధ్యతలతో స్నేహాన్ని మర్చిపోకుండా స్నేహబంధం గుర్తు చేసింది.ఆనందోత్సవాల మధ్య పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంవందలాది మంది పూర్వ విద్యార్థుల కుటుంబాలు ఒకచోట చేరడంతో సందడిగా మారిన వేడుక ఆత్మీయ పలకరింపులు ఆలింగణాల నడుమ నాటి మధుర స్మృతులను నెమరు వేసుకున్న పూర్వ విద్యార్థులు మైదుకూరులోని ఎస్ సి సి ఆర్ కళ్యాణ మండపం లో మైదుకూరు టెన్త్ క్లాస్ బ్యాచ్ఆత్మీయుల అపూర్వ కలయిక ఆహ్వానం ఎంతో సంతోషంగా నిర్వహిం చడంజరిగింది. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులతో చదువుల తల్లి సరస్వతీ దేవికి దీప ప్రజ్వలన చేసిన మైదుకూరు జడ్పీ హైస్కూల్ ఉన్నత పాఠశాల, ఎస్ ఎస్ సి బ్యాచ్ 10వ తరగతి, 1995 -1996బ్యాచ్ విద్యార్థులు ఉపాధ్యాయులు ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మరియు పూర్వ విద్యార్థులు తన అనుభవాలను పరిచయం చేస్తూ 1995-96లో పదో తరగతి పాసైన తర్వాతఏదో ఒక సందర్భంలోకలిసిన వాళ్ళు కొంత మంది ఉంటే.మరి కొంతమంది విద్య,ఉపాధి, వివాహం ఇతర కారణాలతో ఎక్కడెక్కడికో వెళ్ళిస్థిర పడటం జరిగింది.అయితే ఇన్నేళ్ళ అయినా పాతికేళ్ల క్రితంఈ పాఠశాలలో గడిపిన ఆనందకరమైన క్షణాలుమిగిలినమధురానుభూతులు. ఆత్మీయ పలకరింపులు ఉపాధ్యాయుల వాత్సల్యం.మరుపు రానివి అజారామరణమైనవిఈ పాతికేళ్లలో జీవన పోరాటంలో విద్య, ఉద్యోగంపెళ్లిపిల్లలుబాధ్యతల్లో మునిగి తేలిన మనం.మన ఉరుకులపరుగుల జీవితాల్లోఒకరోజుని మరలామన మిత్రులతో, ఉపాధ్యాయులతో గడిపిపాత జ్ఞాపకాలనునెమరు వేసుకునే అపూర్వ అవకాశంఈ ఆత్మీయ కలయిక కుటుంబాలతో సహా పాల్గొని.ఈ రోజుని మన జీవితాలలో మరోమధుర జ్ఞాపకంగా మలచుకో వాలని కోరుకుంటూమంచికి మారుపేరు మహిమా న్వితమైనది స్నేహబంధమేఎంచదు భేదభావముల నెన్నటికీ తమ మిత్రులందునన్పంచుచు ప్రేమ బంధములు బాధల నెల్లను త్రుంచగల్గులేమించిన బంధమేది షించును. ఈ పుడమందు గాంచినన్ కులమత భేదమెంచకను కోరును వ్యక్తితనంబు నెప్పుడూఫలితము కోరబోని మధు బంధము మాన సికంబు నందునన్యిల వెలగట్టలేరు సతమెవ్వరు వాస్తవ స్నేహమున్నచోనిలుచును శాశ్వతంబుగను నీరజనాభుని తోడ ధారుణిన్తీయనైనది స్నేహ బంధము దేహముల్ విడియైననూసాయమిచ్చును కష్టముండిన సత్వరంబుగ నెప్పుడున్ఆయువెప్పుడు వెల్గుచుండిలనద్భుతంబగుదీప్తితోఏ యుగ మ్మునకైనగానిమరెంత కాలముకైననూ అన్నట్లుగా మిత్రు లారాపూర్వ విద్యార్థుల సమ్మేళనం అనే కార్యక్రమం పాత మధురస్మృతులనుగుర్తు చేసుకో వడానికి.చేదు స్మృతులను తొలగించు కోవడా నికికష్టం లోఉన్న వాడికి అండగా నిలబడ డానికి. బాధలో ఉన్నవాడిని ఓదార్చడానికి ఆపదలో ఉన్న వాడిని ఆదుకోవడానికి ఇంతమంది నాకు ఉన్నారు అనేభరోసా కల్పిం చడానికి..అంతేకానిపాత గొడవ లను పునరావృత్తం చేయడానికి కాదు. బాల్యంలో తెలిసితెలియక చేసిన తప్పులను మళ్లీ కొనసాగిం చడానికిఅంతకన్నాకాదుమిత్రులారామనం, మనమ ందరం.ఇక్కడ కులాలు లేవు, మతాలు లేవు, వైరాలుఅంత కన్నా లేవు.ఉన్నది ఒక్కటే స్నేహ బంధం.దానిని కాపాడాల్సిన బాధ్యత మనం దరిది అంటూ స్నేహితుల మధ్య ఉపాధ్యాయుల మధ్య మరోసారిస్నేహబంధం కుటుంబాల బం ధువులతో ఈఅపురూపమైనఆత్మీయ సమ్మేళనం మరువలేనిది మరపురానిదిమునుపెన్నడుచూడనిస్నేహ బం ధమే మన స్నేహం అన్నట్లుగా ఉపాధ్యాయులకు సన్మానం చేసి గురుపత్తిని చాటుకోవడం జరిగింది.



# ఆకట్టుకున్న సాంప్రదాయ దుస్తుల పోటీలు : కనువిందు చేసిన రంగవల్లులు



హెచ్ఆర్ మేనేజర్ నరేష్

డిక్సన్ కంపెనీలో పండుగ సందడి - హెచ్ఆర్ మేనేజర్ నరేష్..

**కడప మేజర్న్యూస్** : కడప నగరంలోని ఇం డస్ట్రి యల్ పార్కులో ఉన్న డిక్సన్ కంపెనీలో పని చేస్తున్న కార్మికుల పనిఒత్తిడినితగ్గిం చేం దుకు పండుగ సంద ర్భంగా సాంప్రదాయ దుస్తులు మహిళల చేత రం గవల్లుల పోటీలను అంగరంగ వైభవంగా నిర్వ హించారు. తమ సంస్థల పని చేస్తున్న ఉద్యోగులు కార్మికులు ఇక్కడ నిర్వహించిన పోటీల్లో ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు అని డిక్సన్ కంపెనీ హెచ్ఆర్ మేనేజర్ నరేష్ తెలిపారు. ఇవే కాకుండా ప్రతినెల కార్మికుల కోసం మానసిక ఉల్లాసం కోసం పోటీలను నిర్వహిస్తామన్నారు ఈ పోటీల వల్ల సిబ్బంది పనిచేస్తున్న ఒత్తడిని అధిగమిం చేందుకు ఇలాంటి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామన్నారు మహిళలు ఎంతో చక్కగా వేసిన ముగ్గులు డిక్సన్ కంపెనీ ప్రాంగణం అంతా రంగ వల్లులతో తీర్చిదిద్దినట్లు అయింది ఐదు మంది చొప్పున 103 మంది మహిళలు టీములుగా ఈ పోటీలో పాల్గొన్నారు. 750 మంది కార్మికులు ఉద్యోగులు సాంప్రదాయ దుస్తులతో ముస్తాబై వచ్చారు. పోటీలో గెలుపొందిన వారం దరికీ ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను ఈనెల 20 తేదీన బహుమతులు అందజేస్తామని హెచ్ ఆర్ మేనేజర్ నరేష్ తెలిపారు, ఈ కార్యక్ర మంలో న్యాయ నిర్ణీతలు గా అకౌంటు డిపార్ట్మెంట్ నుంచి బలిత్ ప్రొడక్షన్ డిపార్ట్మెంట్ ఓం ప్రకాష్ సుదీర్ మెయింటెన్స్ డిపార్ట్మెంట్ రామమోహన్ హెచ్ ఆర్ అధికారులు మణికంఠ రెడ్డి పీరా ప్రవల్లిక ప్రసన్న ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.



ముగ్గుల పోటీలను పరిశీలిస్తున్న మేనేజ్మెంట్..

# ప్రొద్దుటూరు అభివృద్ధికి కట్టుబడి వున్నాం

- ఎమ్మెల్యే రాచమల్లు



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** ప్రొద్దుటూరు అభివృద్ధికి కట్టుబడి వున్నామని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తెలిపారు. మున్సిపాలిటీ అభివృద్ధిలో భాగంగా బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని 39 వ వార్డు హనుమాన్ నగర్ పఠాన్ కాలేజీ వద్ద 50 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు డ్రైనేజీ కాలువ కల్వర్టు నిర్మాణానికి ఆయన భూమి పూజ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రొద్దుటూరు పట్టణాన్ని అభివృద్ధి చేయడం ప్రజలు తమకిచ్చిన బాధ్యతఅని,దానినిసమర్థవంతంగానిర్వర్తిస్తామనితెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్చైర్పర్సన్భీమునిపల్లిలక్ష్మీదేవినాగరాజు,వైఎస్ఆర్సిపి రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, వార్డు కౌన్సిలర్ చింపిరి అనిల్ కుమార్, మున్సిపల్ కౌన్సిలర్లు, వైఎస్ఆర్సిపి నాయకులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# జిల్లా మైనార్టీ సంక్షేమ ఎన్జీవో సభ్యులు మహమ్మద్ మాలిక్కు ఘన సన్మానం...



**బి.కొత్తకోట, మేజర్న్యూస్ :** జిల్లా ముస్లిం మైనార్టీ సంక్షేమ ఎన్జీవో సభ్యులు మహమ్మద్ మాలిక్ కు బుధవారం మైనార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బి.కొత్తకోటకు చెందిన హాలే సున్నా తూల్-జమాత్ దర్గా కమిటీ సభ్యులు, ఇటీవల జిల్లా మైనార్టీ సంక్షేమ ఎన్జీవో సభ్యులుగా ఎన్నికైన జి. మహమ్మద్ మాలిక్ కు శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ముస్లిం మైనార్టీ కేంద్ర సంక్షేమ అన్నమయ్య జిల్లా ఎన్జీవో సభ్యులు, జి. మహమ్మద్ మాలిక్ మాట్లాడుతూ ముస్లిం మైనార్టీల అభివృద్ధి, సంక్షేమం, కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు, ఈ కార్యక్రమంలో హాలే సున్నా తూల్ -జమత్ దర్గా కమిటీ సభ్యులు, బిలాల్ మసీదు ముక్తావల్లి, షాహిన్ ఖాన్,మెకానిక్ పెద్ద మాలిక్,ఆయూబ్ ఖాన్,బావాజాన్, షామీర్, సాధిక్,నాసిర్,ఖదీర్, ఉర్దూ స్కూల్ ఛైర్మన్ ఇబ్రహీం, బిస్మిల్లా మసీదు సెక్రటరీ గౌస్, షఫీ, ముస్లిం మైనార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి స్వాగతం పలికిన పోతు గుంట రమేష్ నాయుడు

**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పుట్టపర్తి దగ్గర పాలసముద్రంలో నాసిన్ గర్వించదగ్గ సంస్థను ప్రారంభించడానికి పుట్టపర్తి వచ్చిన సందర్భంగా పుట్టపర్తి విమానాశ్రయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి స్వాగతం పలకడం జరిగింది ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల జిల్లా ఇన్చార్జి పోతు గుంట రమేష్ నాయుడు మాట్లాడుతూలకుహైదరాబాదులోనిసర్దార్వల్లభాయ్అకాడమీ ద్వారా దేశంలో సెలెక్ట్ అయిన వారందరికీ ట్రైనింగ్ ఎలా ఇస్తున్నారో అలాగే ఇండియన్ రెవిన్యూ సర్వీస్లో దేశవ్యాప్తంగా సెలెక్ట్ అయిన వారందరికి కూడా మన రాష్ట్రంలోనిఈనేషన్సంస్థలుఅందరికీ ట్రైనింగ్ ఇచ్చే గొప్ప సంస్థని అటువంటి సంస్థ కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో మన రాష్ట్రంలో సుమారు 500 కోట్ల పైచిలుకతో500ఎకరాల్లో సంస్థను నిర్మించడం ఈ రాష్ట్ర అభివృద్ధి పట్ల మోడీ కొన్న చిత్తశుద్ధి తెలియజేస్తుందని వారు అన్నారు ఈ సందర్భంగా మోడీ యోగక్షేమాలు మీ బాధ్యతలు మీ పేరు పలకరింపుతో చేయడం జరిగింది



# కాంగ్రెస్ పార్టీ జిల్లా సెక్రటరీగా పైడి కాల్వ నాగరాణి నియామకం



**కడప సెవెన్ రోడ్స్ మేజర్‌న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ జిల్లా సెక్రెటరీగా పైడి కాల్వ నాగరాణీ నియామకాన్ని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంల తులసి రెడ్డి చేతుల మీదుగా అందుకున్నట్టు ఆమె ఒక ప్రకటన తెలిపారు. ఈ సందర్భంగా నాగరాణి మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని పార్టీని 2024 రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చేయడమే తమ లక్ష్యమని ఈ సందర్భంగా ఆమె విలేకరులతో చెప్పారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు పిసిసి రాష్ట్ర కార్యదర్శి చీకటి చార్లెస్ పిసిసి డెలిగేట్ పొట్టిపాటి చంద్రశేఖర్ రెడ్డి, సుబ్రమణ్య శర్మ, మాజీ సేవాదళ్ అధ్యక్షురాలు షేక్ గౌసియా,, ఎన్ఎస్‌యుఐ సుబ్బారెడ్డి, శ్యామలమ్మ ,అబ్దుల్ రసూల్, కేతిరెడ్డి తిరుపాల్రెడ్డి, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య సురక్ష విజయవంతం



**యర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** పట్టణ పరిధిలో స్థానిక మున్సిపల్ అర్బన్ హెల్త్ సెంటర్ నందు నిర్వహించిన ఆరోగ్య సురక్ష కార్యక్రమం విజయవంతం అయినట్లు మున్సిపల్ చైర్మన్ మూలే హర్షవర్ధన్ రెడ్డి తెలిపారు. బుధవారం మున్సిపల్ కమిషనర్ పగడాల జగన్నాథ్ తో కలిసి ఆయన వైద్య శిబిరాన్ని పరిశీలించారు. అనంతరం క్రాంతి నగర్ సచివాలయంనకు చెందిన 4,5 వార్డుల ప్రజలు, పాల్గొని వైద్య పరీక్షలు చేసుకున్నట్లు ఆయన తెలియ జేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలకు జగనన్న ఆరోగ్య సురక్ష కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రభుత్వ వైద్యులు శ్రీనాథ్, ఆర్ ఓ గంగిరెడ్డి, పట్టణ వైస్సార్సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీని ప్రధానిని చేయుటమే కాంగ్రెస్ ధ్యేయం

### కాంగ్రెస్ పార్టీలో చేరిన పలు కుటుంబాలు

**పులివెందుల మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలుగా వైయస్ షర్మిల నియామకం పట్ల పులివెందుల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీనివాసరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పులివెందుల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వేలూరు శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. అనంతరం పులివెందుల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వేలూరు శ్రీనివాసరెడ్డి పలు కుటుంబాలను కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తొండూరు మండలం మల్లెల, సైదాపురం గ్రామాలకు చెందిన వారిని పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో గజ్జల ప్రతాప్,, షేక్ దర్గా ఇమామ్ భాష, జయచంద్ర, సుబ్బయ్య, నాగూర్ ప్రదీప్, షేక్ బికారి , దర్గా అబ్దుల్లా తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా వేలూరు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రాహుల్ గాంధీని భారత ప్రధానిగా చూడడమే దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి కోరికని . ఇందుకోసం ఆయన కుమార్తె వైఎస్ షర్మిలమ్మ ఆధ్వర్యంలో తామంతా కలిసి సార్వత్రిక ఎన్నికల్లో కష్టపడి పని చేస్తామని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో పులివెందుల పట్టణ అధ్యక్షుడు అంబకపల్లి శ్రీకాంత్ తొండూరు మండల అధ్యక్షుడు మధు తదితరులు పాల్గొన్నారు.



# మా గ్రామాన్ని దత్తత తీసుకోవడం గౌరవంగా ఉంది

### గ్రామస్థులు ఆహార విజ్ఞాన శాస్త్ర కళాశాల విద్యార్థుల సేవలు వినియోగించుకుందాం – గ్రామ సర్పంచ్ అంకాలమ్మ



**పులివెందుల మేజర్ న్యూస్ :** పులివెందుల లోని "ఆహార విజ్ఞాన శాస్త్ర , సాంకేతిక కళాశాల"కు చెందిన నాల్గొవ సంవత్సర ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు "జాతీయ సేవ పథకం"లో భాగంగా ఏడు రోజుల పాటు అనగా 17 జనవరి నుండి 23 జనవరి వరకు లింగాల మండలం ఇప్పట్ల గ్రామంలో 'ప్రత్యేక శిభిరాన్ని' నిర్వహించనున్నారు. అందులో మొదటి రోజులో భాగంగా జాతీయ సేవ పథకం యొక్క ప్రత్యేక శిబిరము ప్రారంభోత్సవ కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమం అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్.ఎస్.బేగ్ అధ్యక్షతన జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా గ్రామ సర్పంచ్ అంకాలమ్మ, విశిష్ట అతిథులుగా సచివాల యం సంక్షేమ సహాయకులు సుధీర్, సచివాలయం మహిళా పోలీస్ కవిత అతిధిగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి వారు విచ్చేసారు. ఈ సందర్భంగా జాతీయ సేవ పథకము కార్యక్రమ అధికారి శ్రీమతి నజ్మా మాట్లాడుతూ ప్రత్యేక శిబిరములో భాగంగా ఏడు రోజులు జరగబోయే వివిధ కార్యకలాపాల వివరాలు తెలియచేసారు, కళాశాల దత్తత తీసుకున్న గ్రామంలో ప్రత్యేక శిబిరాన్ని నిర్వహించటం ఆనందంగా ఉందన్నారు. అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్.ఎస్.బేగ్ మాట్లా డుతూ తమ కళాశాలకు చెందిన ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు గ్రామస్థులతో మమేకం అయ్యి వారి సమస్యల పరిష్కారానికి తమ వంతుగా ప్రయ త్నిస్తారని గ్రామస్థులకు తెలియ చేసారు. ముఖ్య అతిధి శ్రీమతి అంకాలమ్మ మాట్లా డుతూ ఈ శిబిరానికి సహకారం అందిస్తా మని తెలియచేశారు. విశిష్ట అతిథులు సుధీర్, కవిత లు మాట్లాడుతూ సచివాల యం నుండి కూడా సహకారం అంది స్తామని తెలియచేసారు. స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ విద్యార్థుల యొక్క కర్తవ్యం మరియు బాధ్యతను గుర్తు చేస్తు వారికి ప్రేరణ అందించారు. మొదటి రోజు కార్యక్రమములో భాగంగా ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు గ్రామంలోని సమస్యలు, వారి జీవన విధానంమీదసర్వేనిర్వహించారు. ఈకార్యక్ర మంలో ఇప్పట్ల గ్రామస్థులు, కళాశాల అధ్యాప కులుడాక్టర్ జయమ్మ, కుమారి పావన దీప్తి, డాక్టర్ రాజశేఖర్, ఎన్.వి.సుబ్బారెడ్డి నాల్గొవ సంవత్సర ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# తెలుగు వెలుగు జాతీయ పురస్కారాలకు దరఖాస్తులు ఆహ్వానం

### – రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి వెల్లడి



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో తెలుగు వెలుగు బ్రహ్మోత్సవాలు – 2024ను పురస్కరించుకొని వివిధ రంగాలలో కృషి చేసిన వారు తెలుగు వెలుగు జాతీయ పురస్కారాలకు దరఖాస్తు చేసుకొనవచ్చునని రాయలసీమ జోన్ అధ్యక్షులు తిరుపతి రావుతో కలసి తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి తెలిపారు.ఈ సందర్భంగా బుధవారం తెలుగు వెలుగు సాహితీ వేదిక వ్యవస్థాపక చైర్మన్ పోలోజు రాజకుమార్ ఆదేశాలతో రాష్ట్ర అధ్యక్షులు లయన్ డాక్టర్ అప్పనపల్లి భాస్కరాచారి మాట్లాడుతూ తెలంగాణ,ఆంధ్రప్రదేశ్,తమిళనాడు,ఒరిస్సా,కర్ణాటక మహారాష్ట్ర రాష్ట్రాలకు చెందిన వారు దర ఖాస్తు చేసుకోవచ్చునన్నారు.తెలుగు సాహిత్యం, రచన, కవులు,కళాకారులు,సంగీతం,నృత్యం,భరతనాట్యం కూచిపూడి,కోలాటం, చిత్రలేఖనం, శిల్పం, నాట కం,జానపదం, మిమిక్రీ, అవధానం ,విద్య, వైద్యం, ఇంద్రజాలం, ముఖాభినయం, హరికథ, బుర్రకథ, ఒగ్గుకథ,రంగస్థల కళాకా రులు, జ్యోతిష్యం,సైన్స్ అండ్ టెక్నాలజీ, వాస్తు, యోగా, డోలక్, హార్మోని యం,భజనకళా,సామాజికసేవ,క్రీడలు,షార్ట్ ఫిలిం, ఉపాధ్యాయులు,ఉద్యోగులు,విద్యార్థులు, మహిళ, యు వజన సంఘాలు, పర్యావరణ పరిరక్షణ ,గ్రామీణ అభివృద్ధి,గ్రామ స్థాయి ప్రజా ప్రతినిధులు వివిధ రంగాల లో పని చేస్తున్న వారు వారి రం గాలలో ఉత్తమ ప్రతిభ కన పరచిన వారు సమా జానికి నిబద్ధతతో సేవలందిం చిన వారు ఈ పుర స్కారాలకు దరఖా స్తులు చేసు కొనుటకు అర్హులన్నారు.ఆసక్తిగలవారుపురస్కారాలకు దరఖాస్తులను జనవరి 31,2024 లోపు చేసుకొని తెలుగు వెలుగుజాతీయపురస్కారాలప్రధానోత్సవ కార్యక్ర మంవేదికతిరుపతిజిల్లా తిరుపతిలో 2024 ఫిబ్రవరి మాసంలో జరగుతుం దన్నారు. మరిన్ని వివరాలకు 9100174351, 94405 85309, 998530 3040 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

# బలిజ సంఘం అధ్యక్షుడు రాఘవేంద్ర ఆధ్వర్యంలో శ్రీకృష్ణదేవరాయ జయంతి



**సింహాద్రిపురం మేజర్ న్యూస్ :** శ్రీకృష్ణదేవరాయ బలిజసంఘం అధ్యక్షులు తుపాకుల రాఘవేంద్ర ఆధ్వర్యంలో సింహాద్రిపురం శ్రీకృష్ణదేవరాయుల 553 జయంతి వేడుకలు బుధవారం సింహాద్రి పురం మండలంలో బొడ్డయ్యపాలెం ప్రాంగణంలో ఘనంగా జరిగాయి, ఈ కార్యక్రమాల్లో భాగంగా ముందుగా శ్రీకృష్ణదేవరాయల చిత్రపటానికి పాలాభిషేకం, పూలమాలలు వేసి బలిజ సంఘీయులు ఆ మహనీయుని స్మృతికి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అధ్యక్షుడు తుపాకుల రాఘవేంద్ర మాట్లాడుతూ శ్రీ కృష్ణదేవ రాయలువిజయనగర సామ్రాజ్య చక్రవర్తి, తెలుగు ప్రబంధ కవి, సాహితీ సమరాంగణ సార్వ భౌమునిగా ప్రఖ్యాతుడు."దేశభాషలందు తెలుగు లెస్స" అంటూ తెలుగు భాష జాతి వైభవాన్ని ప్రపంచం నలుమూలలకు తెలియ జేసిన విజయనగర సామ్రాజ్య మహా చక్రవర్తి ఆముక్త మాల్యద గ్రంథాన్ని రచించిన శ్రీ కృష్ణ దేవరాయలు, విజయనగర సామ్రాజ్యం అత్యున్నత స్థితికి చేరుకుందన్నారు దక్షిణ భారతదేశంలోని పాలించిన గొప్ప చక్రవర్తిలో శ్రీకృష్ణదేవరాయలు ఒక్కడిగా పేరు గాంచారన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ ఇండ్ల రామకృష్ణ, తుపాకుల శ్రీనివాసులు, టిరాజులు, సాంబశివుడు, తుపాకుల రమణ, ఆకుల రామాంజనేయులు, డాక్టర్ సాయి, ఇండ్ల కుమారు, బలిజ సంఘీయులు పాల్గొన్నారు

# టూటౌన్ ఎస్ఐగా రామకృష్ణ



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** ప్రొద్దుటూరు టూ టౌన్ ఎస్సైగా రామకృష్ణ బుధవారం బాధ్యతలు చేపట్టారు. టూ టౌన్ ఎస్ఐగా పనిచేస్తున్న రెడ్డి సురేష్ మైలవరంపోలీస్‌స్టేషన్ కు ఉన్నతాధికా రులు బదిలీ చేసిన విషయం తెలిసిందే. జిల్లాలో పలువురు ఎస్ఐలను ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని జిల్లా పోలీసు అధికా రులు బదిలీ చేశారు. ఈ క్రమంలో కడప తాలూకా ఎస్ఐగా ఉన్న రామకృష్ణ ప్రొద్దు టూరు టూ టౌన్ కు విచ్చేశారు. ఈ సం దర్భంగా ఎస్సై రామకృష్ణ మాట్లాడుతూ టూటౌన్ పరిధిలో అసాంఘిక కార్య కలాపాలుజరగకుండా కాపాడతామన్నారు.

# శ్రీ రామల దేవాలయానికి విరాళం

**రైల్వే కోడూరు మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలంగాదెల వెంకట రామాపురంలో శ్రీ రామాలయ నిర్మాణానికి ముక్కా రూపానంద రెడ్డి ఫౌండేషన్ అధినేత ముక్కా రూపానంద రెడ్డి తనయుడు ముక్కా సాయి వికాస్ రెడ్డి 50వేల రూపాయలు విరాళం చెక్కును కనుమ పండుగ సందర్భంగా అందజేశారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ శ్రీ రాములవారిఆలయాన్ని నిర్మించే, ఈ పవిత్ర యజ్ఞంలో తన వంతుగా యాబై వేల విరాళం అందించడం చాలా సంతోషకరంగా ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుబ్బలక్ష్మమ్మ స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



## మహాప్రస్థానం జయప్రదం చేయండి : దండు వీరయ్య మాదిగ



**యర్రగుంట్ల మేజర్ న్యూస్ :** 2024లో జరగనున్న ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు ప్రస్తుతం ఉన్నటువంటి రిజర్వేషన్ల స్థానాలతో పాటు జనరల్ స్థానాల్లోదళితులకుప్రాతినిధ్యం కల్పించే అంశాలపై ఆంధ్రప్రదేశ్ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో ఈనెల 20వ తేదీన విజయవాడలోని గాంధీనగర్ ప్రెస్ క్లబ్ లో మాదిగల రాజకీయ మహాప్రస్థానం మొదటి సమావేశం జరగనున్నది ఈ సమావేశానికి ఆంధ్రప్రదేశ్ లోని ఏపీ ఎమ్మార్పీఎస్ ముఖ్య ప్రతినిధుల బృందం హాజరుకావాలని ఈరోజు ఎర్రగుంట్ల కు వచ్చిన ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు దండు వీరయ్య మాదిగ పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో మొదలు కొని రాష్ట్ర విభజన అనంతరం వరకు ప్రస్తుతం ఉన్నటువంటి షెడ్యూల్డ్ స్థానాలు కొత్తగా పెరగలేదు ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్లో 29 అసెంబ్లీ స్థానాలు 4 పార్లమెంట్ స్థానాలు ఉండగా ఇందులో 21 మంది మాల సామాజికవర్గం సభ్యులు 3 పార్లమెంట్ సభ్యులుగా ఉన్నారని మాదిగలు 8 మంది ఎమ్మెల్యేలు 1 పార్లమెంటు సభ్యులు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. 2024ఎన్నికల్లో మాదిగలకు అన్ని పార్టీలు సమాన ప్రాతినిధ్యంకల్పించాలని అంశంపై విజయవాడలో రాష్ట్ర ప్రతినిధుల సమావేశం జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్రఅధ్యక్షులుదండువీరయ్య మాదిగ తెలిపారు. ఈకార్యక్రమంలోరాష్ట్ర చర్మ, డప్పుకళాకారుల సంఘం అధ్యక్షులు నాగభూషణం, ఎం ఎస్ ఎఫ్ జమ్మలమడుగు అధ్యక్షులుకొమ్ము రఘు రాముడు మండలఅధ్యక్షులుబూచుపాటిరామాంజ నేయులు జిల్లాసహాయకార్యదర్శిఈశ్వరయ్య,మండల ప్రచార కార్యదర్శిఓబుల గాల్ల, చంద్ర ఓబులేసు గంగాధర్, వెంకటేశు,మాతయ్య ,సుబ్బయ్యలు పాల్గొన్నారు.

## పేదలకు తినుబండారాలు పంపిణీ



తినుబండారాలు పంపిణీ చేస్తున్న మెడికల్ ఆఫీసర్ వెంకట్రామయ్య

**తంబళ్లపల్లె, మేజర్న్యూస్ :** తంబళ్లపల్లె మండల కేంద్రం సమీపంలోని పరసతోపులో గత కొంతకాలంగా గుడారాల్లో నివసిస్తున్న సంచార జాతి నిరుపేదలు, పిల్లలకు ఆరోగ్యవరం కు చెందిన దివంగత డాక్టర్ వెస్లీ ట్రస్ట్ ఆధ్వర్యంలో రొట్టెలు, బిస్కెట్లు, పలు రకాల తినుబండారాలు స్థానిక మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వెంకటరామయ్య, డాక్టర్ వెస్లీ కుమారుడు డాక్టర్ రిచర్డ్ లు పంపిణీ చేశారు. అదేవిధంగా తంబళ్లపల్లె కు సమీపంలోని సంతోపు వద్ద గల సంచార జాతి పిల్లలకు సైతం తినుబండారాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారితో మాట్లాడుతూ చిన్నారులను బడికి పంపాలని చదువు కోసం ప్రభుత్వం కోట్లు ఖర్చు చేసి సహకరిస్తుందని ప్రతి చిన్నారి తప్పక బడిలో చేర్పించాలని వారి తల్లిదండ్రులకు సూచించారు. సంచార జాతికి చెందిన వారు ఆరోగ్య విషయంలో సైతం జాగ్రత్తలు పాటించాలని ఆరోగ్యపరంగా సమస్యలు వస్తే వెంటనే స్థానికంగా గల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్సలు పొందాలని సూచించారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ మాట్లాడుతూ డాక్టర్ వెస్లీ మృతి తీరని లోటని ఆయన మదనపల్లి, తంబళ్లపల్లె ప్రాంత నిరుపేద రోగులకు చేసిన సేవ మరో రానివని కొనియాడారు. వీరి వెంట ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది,పలువురు యువకులు, ప్రజలు పాల్గొన్నారు.

## పేకాట రాయుళ్లు ఏడుగురు అరెస్ట్...

**ములకలచెరువు, మేజర్న్యూస్ :** ములకలచెరువు మండలం,గూడుపల్లి సమీపంలో మంగళవారం పేకాట ఆడుతున్నట్లు సమాచారం రావడంతో ఎస్సై తమ సిబ్బందితో కలిసి దాడులు జరిపి పేకాట ఆడుతున్న ఏడుగురిని అదుపులోకి తీసుకుని వారి నుంచి రూ. 4300 స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై గాయత్రి తెలిపారు. ఈ దాడిలో పోలీస్ సిబ్బంది సుబ్బు, హరి, కుమార్, మహేష్, చిరంజీవి పాల్గొన్నారు.

## దిగువ పట్నం కాలనీలో 45 కుటుంబాలు టిడిపిలో చేరిక



**జమ్మలమడుగు మేజర్న్యూస్ :** జమ్మలమడుగు మున్సిపాలిటీ పరిధిలోని దిగువపట్నం కాలనీలో 45 కుటుంబాల వారికి తెలుగుదేశం పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి భూపేష్ సుబ్బరామిరెడ్డి పార్టీలో చేరిన వారు బిర్రు సంతోష్, మోహన్, పేతురు, పురుషోత్తం, శ్రీనివాసులు, సత్యం, కనకయ్య, లక్ష్మయ్య, చెన్నయ్య,మోహన్,పురుషోత్తం,చెన్నయ్య,పుల్లయ్య,జయపాల్,మధు, చంద్ర నాయక్, చంద్రమోహన్, రవి వర్మ, క్రిస్టఫర్, దేవి, భారతి, సునీత, బుజ్జి, వసుంధర,మేరీ,కల్పన,మరియమ్మ,బాలమ్మ,మరియమ్మ,బాలమ్మ, స్వర్ణలత, రమణమ్మ,శాంతమ్మ,పద్మావతి,సత్యవతి,తదిత కుటుంబాల వారు పార్టీలో చేరినారు. సందర్భంగా భూపేష్ రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు సైనికుల పనిచేసి రా నున్న ఎన్నికల్లో జమ్మలమడుగులో తెలుగుదేశం పార్టీ జెండా ఎగర వేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణరెడ్డి,ఎక్స్ఎమ్మెల్సీశివనాథ్ రెడ్డి , కడప పార్లమెంట్ అధ్యక్షులు లింగారెడ్డి, రామకృష్ణ,సురేష్ నాయుడు, రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి శ్రీనివాసులు,నెల్సన్ కుమార్, ఫిలిప్,జయపాల్, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు దేవబడి కుటుంబఅభిమానులు పాల్గొన్నారు.



## శ్రీ కోదండ రామాలయానికి రెండు లక్షల విరాళం

**నందలూరు మేజర్న్యూస్ :** మండలంలోని నాగిరెడ్డి పల్లె మేజర్ గ్రామ పంచాయతీ అరవపల్లె లోని శ్రీ కోదండ రామాలయానికి తిరుపతికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త చేజర్ల ఇంద్ర కుమార్ రాజు 2 లక్షల రూపాయల విరాళాన్ని ప్రకటించారు. బుధవారం నిర్మాణంలో ఉన్న ఆలయాన్ని సందర్శించిన ఆయనను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పూలమాల, శాలువాతో ఘనంగాసత్కరించారు. నందలూరులో ఒక కార్యక్రమానికి విచ్చేసిన ఆయనని ఎన్.ఆర్.ఐ ఆకుల చలపతి గుడికి ఆహ్వానించారు. ఈ నేపథ్యంలో ఇంద్ర కుమార్ రాజు తన వంతు సహకారంగా 2 లక్షల రూపాయలను రెండు మూడు రోజుల్లో అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నాయకులు గంపా సుధాకర్, డాక్టర్ అరిగే రాంప్రసాద్, సుధాకర్, పల్లెనాగయ్య,నారపశెట్టివేణు,మహేష్,విశ్రాంతఉపాధ్యాయుడు నరసింహా రావు, నారపుశెట్టి శివ, దుష్యంత్, సాయి తేజ తదితరులు పాల్గొన్నారు.



ఇంద్ర కుమార్ రాజును సత్కరిస్తున్న ఆలయ కమిటీ నాయకులు

## ప్రతి కూలీకి పని కల్పించాలి

– అన్ని పంచాయతీలలో పనులు ప్రారంభించాలి



మాట్లాడుతున్న ఏపీవో వసంత కుమార్

**దువ్వూరు, మేజర్న్యూస్ :** మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకమునకు వెళుతున్న కూలీలకు ప్రతి ఒక్కరికి పని కల్పించాలని మండల ఉపాధి హామీ ఎపిఓ డాక్టర్ వసంత కుమార్ పేర్కొన్నారు. బుధవార ము స్థానిక ఎంపిడిఓ సభాభవనంలో మండలంలోని ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ తో సమావేశం నిర్వహిం చారు . ఈ సందర్భంగా ఏపీవో డాక్టర్ వసంత కుమార్ ఉపాధిహామీ ఈసీ ప్రియాంక లు మాట్లాడు తూ మండలంలోని 23 గ్రామ పంచాయతీలలో పనికి వెళ్తున్న ఉపాధి హామీ కూలీలకు పని కల్పించాలన్నారు. ప్రతి ఒక్క కూలీకి 272 రూపాయలు పడేటట్లు పని కల్పించాలన్నారు. ఇంకా ఉపాధి హామీ పనులపై చర్చించడం జరిగిందన్నారు. మండలములోని గ్రామపంచాయతీలలో ఉపాధి పనులు ప్రారంభించాలని తెలిపారు . ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## రాష్ట్రీయ వాల్మీకి ధర్మసమాజ్ కమిటీలో పలువురికి నూతన బాధ్యతలు

– రాష్ట్రీయ వాల్మీకి ధర్మసమాజ్ సౌత్ ఇండియా అధ్యక్షులు గంపల గంగరాజు



**మదనపల్లె,మేజర్న్యూస్ :** రాష్ట్రీయ వాల్మీకి ధర్మసమాజ్ నూతన రాష్ట్ర మరియు రాయలసీమ, జిల్లా కమిటీలలో పలువురికి బాధ్యతలు అప్పగించడం జరిగిందని రాష్ట్రీయ వాల్మీకి ధర్మ సమాజ్ సౌత్ ఇండియా అధ్యక్షులు గంపల గంగరాజు పేర్కొన్నారు. బుధవారం స్థానిక ప్రెస్ క్లబ్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో రాష్ట్ర అధ్యక్షులు మేకల విజయ్ మోహన్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూలకుంట్ల హరిబాబు,రాష్ట్ర యూత్ ప్రెసిడెంట్ టేకుపల్లి శ్రీనివాసులు,రాష్ట్ర గౌరవ అధ్యక్షులు బొగ్గిటి కృష్ణమూర్తిల సంయుక్త ఆధ్వర్యంలో రాష్ట్రీయ వాల్మీకి ధర్మసమాజ్ (భవదాస్) నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని రాష్ట్రీయ వాల్మీకి ధర్మ సమాజ్ సౌత్ ఇండియా అధ్యక్షులు గంపల గంగరాజు వెల్లడించారు. ఈ నూతన కమిటిలో జాతీయ ప్రధాన కార్యదర్శిగా మక్కినేని వేణుగోపాల్,సౌత్ ఇండియా ప్రధాన కార్యదర్శిగా కొత్తవుడుం శంకర,సౌత్ ఇండియా యూత్ ప్రెసిడెంటుగా వీరయ్య,సౌత్ ఇండియా జాయింట్ సెక్రెటరీగా లక్ష్మీనారాయణ, రాయ లసీమ వర్కింగ్ ప్రెసిడెంటుగా చెన్నం శ్రీరాములు,రాయలసీమ అధికార ప్రతినిధిగా నంద కుమార్,రాయలసీమ సెక్రటరీగా చెన్నం నాగరాజు,అన్నమయ్య జిల్లా యూత్ అధ్యక్షుడుగా శివకుమార్,అన్నమయ్య జిల్లా సెక్రెటరీగా శశి కుమార్, అన్నమయ్య జిల్లా అధికార ప్రతినిధిగా తలారి కృష్ణప్ప,మదనపల్లి నియోజకవర్గ అధ్యక్షుడుగా రాగిపిండి రమణ,నిమ్మనపల్లి మండల వైస్ ప్రెసిడెంటుగా బాలే శ్రీనివాసులులను నియమిస్తూ,నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్బంగా పలువురు మాట్లాడుతూ వాల్మీకి జాతి అభివృద్ధి కోసం ఎస్టీ సాధనే ఏకైక అజెండాగా అందరినీ కలుపుకొని పోరాడు తామని ప్రకటించారు. గడిచిన దశాబ్ద కాలంగా వాల్మీకి ఎస్టీ సాధన కోసం అలుపెరగని పోరాటం కొనసాగిస్తున్న రాజకీయ పార్టీలు వాల్మీకులను కేవలం ఓటు బ్యాంకుగా వాడుకుని విస్మరిస్తున్నారని ఆరోపించారు. త్వరలో జరిగే ఎన్నికల్లో ఎవరైతే ఎస్టీ సాధనకు మద్దతు ప్రకటిస్తారో వారికే తమ జాతి అండగా ఉంటుందని స్పష్టం చేశారు. కోసం పూర్తిస్థాయిలో జిల్లా,రాష్ట్ర,జాతీయ కమిటీలను ఏర్పాటు చేసుకొని ముందుకు సాగుతామన్నారు. నూతనంగా బాధ్యతలు అందుకున్న పలువురు మాట్లాడుతూ తమ జాతి మనుగడ మరియు అభివృద్ధి,ఎస్టి సాధన కోసం రాష్ట్రీయ వాల్మీకి ధర్మసమాజ్ ఆదేశాలు మేరకు రాజీలేని పోరాటం సాగిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేగల రామకృష్ణ,వాల్మీకి కుల పెద్దలు,వాల్మీకి కుటుంబ సభ్యులు,వాల్మీకి నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన 180 కుటుంబాలు

**రైల్వే కోడూరు మేజర్న్యూస్:** రైల్వే కోడూరు పట్టణంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సయ్యద్ అహ్మద్, నియోజకవర్గ కన్వీనర్ ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లా బకాష్ సమక్షంలో దాదాపు ఎస్సీ ఎస్టీ, ముస్లిం మైనారిటీ కాంగ్రెస్ పార్టీలో స్వాగతం పలుకుతూ పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. గతకొంత కాలంగా జనసేన పార్టీలో ఉన్న మహిళలు ఇప్పుడు షర్మిలమ్మ పీసీసీ పగ్గాలు చేపట్టిన నేపథ్యంలో మహిళలుతో పాటు దాదాపు 180కుటుంబాలుకాంగ్రెస్పార్టీలోచేరారు. పార్టీవెంటనడుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు షేక్ ఆఫ్రీన్, రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ కదిరిగాళ్ల శాంతయ్య, పుల్లంపేట, ఓబులవారిపల్లి మండల అధ్యక్షులు రమేష్ హరికృష్ణ రెడ్డి, మదనపల్లె మండల అధ్యక్షుడు అమీర్, ముస్లిం నాయకులు హఫీజ్ ఉల్లా, మక్బూల్, జబీబుల్లా, అస్లాం, షకీల్, జహంగీర్, గౌస్, జహీర్, కోటేశ్వరమ్మ, యూత్ లీడర్ కృష్ణ, సీనియర్ లీడర్ బ్రహ్మయ్య పాల్గొన్నారు.



# డాక్టర్. బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ శుభపరిణామం

– ఎమ్మెల్యే రాచమల్లు



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో డాక్టర్. బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ శుభపరిణా మమని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక వైఎంఆర్ కాలనీలోని వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసిం హారెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమా వేశంలో ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహా విష్కరణకు ప్రొద్దుటూరు నుండి ప్రభుత్వం ఏర్పాటు చేసిన 5 బస్సులలో 250 మంది వెళ్లనున్నారని తెలిపారు. ఈనెల 19వ తారీఖునభిన్నత్వంలోఏకత్వాన్ని ప్రతిబింబిస్తూ విజయవాడ నడిబొడ్డున దాదాపు 19 ఎకరాల సువిశాల మైదానంలో 125 అడుగుల డాక్టర్. బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ ప్రజాస్వామ్య వాదులకు శుభదినం అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ తమప్రభుత్వహయాంలోజరగటం గర్వించదగ్గ విషయమని, వందల కోట్ల రూపాయల వ్యయంతో తమ ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ప్రపంచ పర్యాటకులు ఆకర్షించే విధంగా మ్యూజికల్ మౌంటెన్, లైబ్రరీ, మ్యూజియం, కన్వెన్షన్ సెంటర్, అంబేద్కర్ జీవిత విశేషాలను తెలియజేస్తూ థియేటర్ ఏర్పాటు చేశామని వివరించారు. పండుగ వాతావరణంలో విగ్రహావిష్కరణ జరగనున్న నేపథ్యంలో, రాష్ట్రం నలుమూలల నుండి దళిత జాతి నాయకులు, బిడ్డ లు, అగ్రవర్ణాలకు చెందిన ప్రజాస్వామ్య వాదులు పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రొద్దుటూరు నుండి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఐదు బస్సు లలో దాదాపు 250 మంది విజయవాడకు చేరన్నట్లు,ఇందులోభాగంగానే ప్రొద్దుటూరు లోని ముఖ్య నాయకులు, కార్యకర్తలు వారి వారి వాహనాలలో విజయవాడకు చేరుకుం టారని, సీఎం జగన్మోహన్ రెడ్డి చేతుల మీదుగా విగ్రహా ఆవిష్కరణ అనంతరం తిరిగి ప్రొద్దుటూరుకు బయలుదేరుతామని వెల్లడించారు.


# విలేఖరులు కావలెను

17 సంవత్సరాలుగా వెలువడుతున్న ప్రముఖ తెలుగు దినపత్రికలో పనిచేయడానికి మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో విలేఖరి, ఆర్.సి. ఇన్‌చార్జి, స్టాఫ్ రిపోర్టర్‌గా పని చేయడానికి వెంటనే దరఖాస్తు చేసుకోండి.

**కడప జిల్లా**
కడప నియోజకవర్గంలో
కడప సిటీ, క్రైం
టౌన్, అర్బన్
జమ్మలమడుగు నియోజకవర్గంలో
జమ్మలమడుగు అర్బన్,
మైలవరం,
పెద్దముడియం

ప్రొద్దుటూరు నియోజకవర్గంలో
ప్రొద్దుటూరు రూరల్, అర్బన్
మైదుకూరు నియోజకవర్గంలో
చాపాడు, ఖాజీపేట,
బీ మఠం
బద్వేలు నియోజకవర్గంలో
బద్వేలు ఆర్సీ ఇన్‌చార్జ్
బద్వేలు టౌన్,అర్బన్

**అన్నమయ్య జిల్లా**
రాయచోటిలో
రాయచోటి క్రైం, సంబేపల్లి
పీలేరు నియోజకవర్గంలో
గుర్రంకొండ
రాజంపేట నియోజకవర్గంలో
ఒంటిమిట్ట, వీరబల్లి
ఓబులవారిపల్లి, పెనగలూరు

మదనపల్లి నియోజకవర్గంలో
మదనపల్లి రూరల్, అర్బన్
తంబళ్లపల్లె నియోజకవర్గంలో
పిటియం,
కడప వైఎస్సార్, అన్నమయ్య జిల్లాలలో అన్ని కేంద్రాల్లో పని చేయడానికి ఆసక్తి కలిగిన అనుభవజ్ఞులైన వారు సంప్రదించ వచ్చును.

సూర్య
యన్.ఆరీఫ్ అలి రీజినల్ మేనేజర్
ఇర్షాద్ బేగ్ బ్రాంచ్ మేనేజర్
సెల్ :
80740 10854
98854 04140
76720 42522


# పోలింగ్ కేంద్రాలలో కనీస వసతులు తప్పనిసరి...

ఈఆర్వోలు, ఏఈఆర్వోలను ఆదేశించిన జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు



**కడప, మేజర్‌న్యూస్:** సాధారణ ఎన్నికల నిర్వహణ కోసం.. జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో కనీస వసతులను కల్పించాలని జిల్లా కలెక్టర్ వి. విజయ్ రామరాజు ఎన్నికల నిర్వహణ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో.. జేసీ గణేష్ కుమార్, డిఆర్వో గంగాధర్ గౌడ్ లతో కలిసి ఎలక్షన్ రిటర్నింగ్ అధికారులు (ఈఆర్వోలు), సంబంధిత అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారుల (ఏఈఆర్వోల)తో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ముఖ్యంగా ప్రతి పోలింగ్ కేంద్రంలో అవసరమైన కనీస వసతులు తప్పనిసరిగా ఉండాలన్నారు. అదేవిధంగా ప్రతి పోలింగ్ కేంద్రంలో ఇంటర్నెట్ తప్పనిసరిగా ఉండాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న సమస్యాత్మకమైన పోలింగ్ కేంద్రాలను గుర్తించి అందుకు సంబంధించి ముందస్తు భద్రతను ఏర్పాటు చేసే దిశగా ఆదేశాలిచ్చారు. అదేవిధంగా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలోని పోలింగ్ స్టేషన్ పరిధిలోని 80 సంవత్సరాలు వయసు పైబడిన ఓటర్లు, దివ్యాంగులను గుర్తించి వారికి సంబంధించిన ప్రత్యేక ఏర్పాట్లను సిద్ధం చేసుకోవాలన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజక వర్గానికి అవసరమైన సెక్టరులు అధికారులను త్వరితగతిన నియమించి వారికి శిక్షణ ఇవ్వాలని





ఆదేశించారు. అలాగే స్టాటిస్టిక్ సర్వైలెన్స్ టీమ్ ను ఫ్లయింగ్ స్క్వాడ్స్ ను త్వరితగతిన నియమించి అందుకుసంబంధించినఏర్పాట్లుసిద్ధం చేసుకోవాలని ఎలక్షన్ రిటర్నింగ్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో కడప, జమ్మలమడుగు,బద్వేలు,పులివెందులఆర్డీవోలు మధుసూదన్,శ్రీనివాసులు,వెంకటరమణ, వెంకటేశ్వర్లు, కలెక్టరేట్ ఓఎస్డీ రఘునాథ్, ఎస్డీసీలు చంద్రమౌళి, కౌసర్ భాను, డిప్యూటీ కలెక్టర్ ప్రత్యూష, జిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారి డా. అంబవరం ప్రభాకర్ రెడ్డి, రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కోడూరులో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం తెస్తా



**చిట్వేలి మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలు మండలం రాబోవు సాధారణ ఎన్నికల్లో కోడూరులో తెలుగుదేశం పార్టీ ఘనవిజయం సాధిస్తుందని అందులో తిరుగులేదని ప్రజలలో ప్రభుత్వం పైన తీవ్ర వ్యతిరేకత ఉందని ప్రజా సమస్యలను గాలికి వదిలేస్తుందని కోడూరు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ కస్తూరి విశ్వనాథం నాయుడుఅన్నారు తెలుగుదేశం పార్టీలోకి ఎవరు వచ్చినాపార్టీలోచేర్చుకుంటామనపార్టీబలపడడానికిఅధినాయకులు ఆదేశాలను తప్పకుండాపాటిస్తాననిఆయనతెలియజేశారురాష్ట్రం 2024 వ సంవత్సరంలో జరిగేఎన్నికలలోతెలుగుదేశంపార్టీకిఅధికారంప్రజలుఅధికారం ఇవ్వకపోతే రాష్ట్రం పూర్తిగా అప్పుల భారం లో కూరుకు పోతుందని ఆయన అన్నారు తిరిగి రాష్ట్రంలో పరిపాలన గాడిలో పటాలంటే ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడువస్తేనేజరుగుతుందిఅనిఅపారఅనుభవం రాజకీయ రాజకీయాలలో అపారచాణిక్యుడుమంచిపరిపాలనదక్షితరాష్ట్రాన్నికాపాడగలిగేదిఒక చంద్రబాబునాయుడు మాత్రమేనని ఆశీర్వదించాలని కోరారు ఈరోజు దాదాపు 100వాహనాలలోతెలుగుదేశంపార్టీఎంపీటీసీలుసర్పంచులుసీనియర్ తెలుగు దేశం నాయకులు బాబు పిలుపుమేరకు విజయవాడ వెళ్లినట్లు సమాచారము

సూర్య

## పాఠకులకు విజ్ఞప్తి

సూర్య పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నేటి దినపత్రిక సూర్యలో ప్రచురితమయ్యే కథనాలు, వార్తలు మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మేము వార్తలను మరింత ఆసక్తికరంగా తీర్చిదిద్దడానికి వీలవుతుంది.

9885404140 ఫోన్ నెంబర్‌కు ప్రతి రోజూ ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగప డుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే...

**ప్రజా స్పందన, నేటి దినపత్రిక సూర్య**
వైఎస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లాలు
8074010854,9885404140
ఈ నెంబర్లకు సంప్రదించండి

# 19న చంద్రబాబు పర్యటనను విజయవంతం చేయండి

హెలిప్యాడు, సభా ప్రాంగణానికి భూమి పూజచేసిన పుత్తా నరసింహారెడ్డి..

**కమలాపురం మేజర్ న్యూస్ :** మాజీ ముఖ్య మంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు వర్యట విజయవంతం చేయాలని రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు కమలాపురం నియోజకవర్గ ఇంచార్జ్ పుత్త నరసింహారెడ్డి తెలిపారు. ఈ నెల 19వ తేదీన కమలాపురం పట్టణంలోని సిఎస్ఐ చర్చి మైదానం అవరణలో తెలుగుదేశం పార్టీ నిర్వహించే రా కదలిరా కార్యక్ర మానికి జరుగుతున్న ఏర్పాట్లను ఆయన పర్యవేక్షించారు. పార్లమెంటు పరిధిలో జరిగే కార్యక్రమం అని తెలిపారు. ఇందుకు తగ్గట్టుగా సభ ప్రాంగణాన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా భూమి పూజ చేసి ఆయనఅనంతరంహెలిపాడ్ ను పరిశీలించారు. కమలా పురం నియోజవర్గంతో పాటు జిల్లా సలుమూలల నుండి లక్ష మంది వరకు కార్యకర్తలు హాజరవుతారని ఆయన తెలిపారు. 19వ తేదీన సాయంత్రం 3 గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతున్నట్లు తెలిపారు. రాష్ట్రం అభివృద్ధి కోసం ప్రజలంతా స్వచ్చందంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సభ ప్రాంగణం పరిశీలన కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు సురేష్ నాయుడు, మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణరెడ్డి, లింగారెడ్డి, ముక్తియార్, యువనాయకులు వుత్తా కృష్ణ చైతన్య రెడ్డి, లక్ష్మి రెడ్డి, కడప పార్లమెంట్ టిడిపి ముస్లిం మైనారిటీ అధ్యక్షులు ఖాదర్ బాషా, కమలాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మాజీ చైర్మన్ జంపాల నరసింహారెడ్డి, దివాకర్ రెడ్డి, రామయ్య, యర్రబల్లె చిన్న సుబ్బారెడ్డి, మల్లేష్ రాయల పలువురు నాయకులు పాల్గొన్నారు..



# ఆసక్తికరంగా ఆడుదాం ఆంధ్రా పోటీలు

**పెద్దమండ్యం, మేజర్‌న్యూస్ :** పెద్దమండ్యం మండలంలో బుధవారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్ర పోటీలు ఎంపీడీఓ శ్రీధర్ రావు సమక్షంలో మండలంలోని పలు పంచాయతీలలో గ్రామాల్లో ఆటల పోటీలు ఆసక్తికరంగా నిలిచాయి. ఈ పోటీలలో క్రికెట్ అటలో బండమీదపల్లి విజేతగా నిలిచింది. వాలీ బాల్ పోటీలో పెద్దమండ్యం విజతగానిలిచింది. బ్యాడ్మింటన్ , కోకో, కబడ్డీ లో కలిచర్ల విజతగా నిలిచింది. విజేతగా నిలిచినా వారికి ఎంపీడీఓ శ్రీధర్ రావు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలోప్రజాప్రతినిధులు,పలుగ్రామాలప్రజలుతదితరులు పాల్గొన్నారు.



విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎంపీడీవో



# విజయవంతంగా రక్తదాన శిబిరం

**సుండుపల్లి మేజర్ న్యూస్ :** సుండుపల్లి మండల కేంద్రం తిమ్మసముద్రం శివాలయం నందు సంఘసేవకులు రమేష్ కత్తి, డా. సయ్యద్ అహ్మద్ ల ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో 30 మంది యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారని నిర్వాహకులు రమేష్ కత్తి, డా. సయ్యద్ అహ్మద్, లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ముజీబుర్రహ్మాన్, రమేష్ కత్తి, వేణు కత్తి, ఈశ్వరయ్య కత్తి, వీణ కత్తి, అశోక్ కత్తి, ముబారక్, మన్సూర్, యోగేంద్ర, ఇంతియాజ్, నవీన్, ఆంజనేయులు, భార్గవ్, భరత్, పవన్, నారాయణ రెడ్డి, దీపా బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, వెంకటేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# సూర్య నేటి దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ

పత్రికా రంగంలో నూతన వరవడి సృష్టించిన సూర్య నేటి దినపత్రిక- బిజెపి మైదుకూరు నియోజకవర్గం కన్వీనర్ మాచనూరు సుబ్బరాయుడు



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** కోడి కూత కంటే ముందుగా తాజా వార్తలతో సూర్య నేటి దినపత్రిక.సూర్య నేటి దిన పత్రిక క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మైదుకూరు నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ బిజెపి నియోజకవర్గ కన్వీనర్ మాచనూరు సుబ్బరాయుడు పత్రికా రంగం లో నూతన వరవడి సృష్టించి, కోడి కూత కంటే ముందుగా తాజా వార్తలు అందించే సూర్య నేటి దినపత్రిక చరిత్ర లో నిలిచిపోతుందని సంక్రాంతి పండుగ రోజున సాయంత్రం దేవుని ఊరేగింపులో సూర్య నేటి దినపత్రిక మైదుకూరు నియోజకవర్గం ఇంచార్జి పాత్రికేయుడు భూమిరెడ్డి రవి కళ్యాణ్ తో కలిసి 2024 సూర్య నేటి దిన పత్రిక క్యాలండర్‌ను ఆవిష్కరించారు. మైదుకూరు నియోజకవర్గ సూర్య నేటి దిన పత్రిక ఇంచార్జి పాత్రికేయుడు భూమిరెడ్డి రవి కళ్యాణ్ మాచనూరు సుబ్బ రాయుడుకి మైదుకూరులోని మాధవ స్వామి ఊరేగింపులో స్వామివారి రథం ముందు శాలువా కప్పి, పూలమాల మాలవేసి కుటుంబ సభ్యుల ముందు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్రిక రంగంలో ప్రస్తుతం ఉన్న పోటీలో నిక్కచ్చిగా నిర్భయంగా వార్తలు రాస్తూ విలువల తో దినపత్రిక నడపడంసూర్య నేటి దినపత్రిక కే సాధ్యమన్నారు. ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉంటూ సమస్య లను అధికారుల దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించడంలో సూర్య కు సూర్య నే సాటి అని కొనియాడారు.

# చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిసిన ఆర్.జె.వెంకటేష్



**మదనపల్లె మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని బుధవారం టిడిపి రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆర్.జె.వెంకటేష్ మాట్లాడుతూ ప్రతి ఏడాది సంక్రాంతి పర్వదినాన్ని చంద్రబాబు నాయుడు కుటుంబ సమేతంగా స్వగ్రామమైన నారావారిపల్లెలో జరుపుకోవడం ఆనవాయితీ అన్నారు.ఈ ఏడాది సైతం సంక్రాంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారని,ఈ వేడుకలకు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ హాజరు కావడం విశేషమన్నారు.ఇందులో భాగంగా మదనపల్లె నియోజకవర్గంలో తాను చేపట్టిన తెలుగుదేశం పార్టీ కార్యక్రమాలను అధినేతలకు వివరించడం జరిగిందని,దీనిపై ఆయన తనను ప్రత్యేకంగా ప్రశంసించారన్నారు.ఎన్నికలు సమీపిస్తున్న వేళ పార్టీ కార్యక్రమాలను మరింత వేగవంతం చేయాలని,టిడిపి-జనసేన మేనిఫెస్టోను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని తద్వారా కూటమి అఖండ విజయానికి కృషి చేయాలని సూచించినట్లు ఆయన తెలిపారు.అధినేత ఆదేశాల మేరకు పనిచేసి మదనపల్లె నియోజకవర్గంలో టిడిపి-జనసేన ఉమ్మడి అభ్యర్థి గెలుపునకు శాయశక్తులా కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు.

# నియోజవర్గ ప్రజలు ఆదరించండి అండగా ఉంటాను

పాలూరులో బాబు షూరిటీ - భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం - గ్రామ గ్రామాన భూపేష్ రెడ్డికి నీరాజనం






పాలూరు గ్రామంలో భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో భూపేష్ రెడ్డి, మినీ మేనిఫెస్టో వివరాలను ప్రజలకు వివరిస్తున్న భూపేష్ రెడ్డి

**జమ్మలమడుగు మేజర్ న్యూస్ :** నియోజవర్గంలోని ప్రతి ఒక్కరూ సైనికులు లాగా పనిచేసే రాబోయే ఎన్నికల్లో ఆదరించండి అండగా అండగా నిలుస్తానని టిడిపి ఇన్చార్జి భూపేష్ రెడ్డి అన్నారు బుధవారంజమ్మలమడుగు నియోజక వర్గంలోని పెద్దముడియం మండలం పాలూరు గ్రామంలో జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి భూపేష్ సుబ్బరామిరెడ్డి ఆధ్వర్యంలో బాబు షూరిటీ - భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. భూపేష్ రెడ్డి పాలూరు గ్రామంలోకి రాగానే గ్రామంలోని టిడిపి కార్యకర్తలు నాయకులు ప్రజలు పూల దండలతో పూల వర్షంతో ఘనంగా ఆహ్వానించారు.మొదటగా భూపేష్ రెడ్డి గ్రామంలో తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరిం చారు. అనంతరం టిడిపి నాయకులు, కార్య కర్తలతో ప్రతి ఇంటికి తిరుగుతు మినీ మ్యానిఫెస్టో ను వివరించడం జరిగింది. ఈ సందర్భంగా భూపేష్ రెడ్డిమాట్లాడుతూవైసీపీప్రభుత్వం వచ్చినప్పటినుండి పేద, మధ్య తరగతి వారిని తీవ్ర ఇబ్బంది పాలు చేస్తుందన్నారు. కరెంటు చార్జీలు, బస్సు చార్జీలు, ఇంటి పన్ను పెంచి ప్రజలను తీవ్రంగా ఇబ్బంది పడుతుందన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు,సైనికులు లాగా పనిచేసి రానున్న సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి, వేయించి నన్ను ఎమ్మెల్యే గా,చంద్రబాబును ముఖ్య మంత్రిగా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రామణారెడ్డి, టిడిపి నాయకులు బాలసుబ్బా రెడ్డి, రామ సుబ్బారెడ్డి, పుసులూరు రామిరెడ్డి, హుస్సేన్ రెడ్డి, ప్రతాపరెడ్డి, సుధీర్ రెడ్డి, బాబుల్ రెడ్డి, బ్రహ్మయ్య, సుధాకర్, శ్రీను, నాగార్జున రెడ్డి, భాస్కర్ రెడ్డి, కుమారస్వామి రెడ్డి, పోరెడ్డి భాస్కర్ రెడ్డి, ముక్కు రామ పుల్లారెడ్డి, రాజశేఖర్ రెడ్డి, చిట్టెపు వెంకట సుబ్బారెడ్డి, మధు, శంకర్, జిల్లా, మండల కార్యవర్గ సభ్యులు, అధిక సంఖ్యలోతెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, దేవగుడి కుటుంబ అభిమానులు పాల్గొన్నారు.

# అంగనవాడి వర్కర్లు నోటీసులకు భయపడి ప్రసక్తే లేదు

అంగన్వాడి హెల్పర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ నాయకులు

**జమ్మలమడుగు మేజర్‌న్యూస్ :** అంగన్వాడి వర్కర్లు ప్రభుత్వం ఇచ్చే నోటీసులకు భయపడి ప్రసక్తి లేదని ఆ యూనియన్ నాయకులు భాగ్యమ్మ లక్ష్మీదేవి కులాయమ్మలు తెలిపారు బుధవారంజమ్మలమడుగు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యాయమైన కోరికలు అడుగుతే రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మొండి వైఖరి వ్యవహరించి నోటీసులు జారీ చేయడం అంగన్వాడి పైన ఎస్మా ఉపయోగించడం మంచి పద్ధతి కాదని న్యాయమైన కోరికలు అడిగినప్పుడు న్యాయంగా సమాధానం చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందన్నారు పట్టణంలోని ఐసిడిఎస్ కార్యాలయం ఎదు రుగా సమ్మె చేస్తున్న ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వం అంగన్వాడీల సమ్మెను అణిచివేయాలని నోటీసులు ఇస్తుందని తాము నోటీసులకు భయపడే ప్రసక్తేలేదనిఉద్యమాన్నిమరింతఉధృతంచేస్తామనివారుతెలిపారు.ఈ కార్యక్రమంలోజమ్మలమడుగుఅంగన్వాడీయూనియన్‌నాయకులు భాగ్యమ్మ ,లక్ష్మీదేవి, నరసమ్మ, కులాయమ్మ,సిఐటియు నాయకులు దాసరి విజయ్, పాల్గొన్నారు.



ఐసిడిఎస్ నిరసన వ్యక్తం చేస్తున్న అంగన్వాడీ వర్కర్లు

# పిసిసి అధ్యక్షులుగా షర్మిలమ్మ నియామకంపై హర్షం : గుండ్లకుంట శ్రీరాములు...



**కడప సెవెన్ రోడ్స్ మేజర్ న్యూస్ :** పిసిసి అధ్యక్షులుగా షర్మిల నియమించటం చాలా సంతోషంగా ఉందన్నారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ కార్యాల యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గుండ్లకుంట శ్రీరాములు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చరిత్రలో ఆంధ్రప్రదేశ్లో మొట్టమొదటిసారిగా మహిళ పిసిసి అధ్యక్షురాలుగా షర్మిల నయమి తులవటం సంతోషంగా ఉందన్నారు. గతంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి రెండుసార్లు పిసిసి అధ్య క్షులుగా ఉండటం మరలా తిరిగి ఆయన కుమార్తె షర్మిల పిసిసి అధ్యక్షురాలు అవడం కాంగ్రెస్ పార్టీకి రాష్ట్రంలో శుభపరిణామం అన్నారు. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీలో సి డబ్ల్యు సి ప్రత్యేక ఆహ్వానితులుగా గిడుగు రుద్రరాజును నియమిం చబడటం చాలా మంచి పరిణామం అన్నారు. ఆయన గత సంవత్సర కాలంలో పార్టీకి ఎన్నో సేవలు చేసి పార్టీని ముందుకు నడిపిం చారన్నారు. గత కొన్ని సంవత్సరాల గా ఎన్నో కష్టాలు పడ్డ పార్టీ కార్యకర్తలను ఉత్సాహంగా ముందుకు నడపడానికి పిసిసి అధ్యక్షురాలు, సి డబ్ల్యూసిరుద్రరాజుఇద్దరు నాయక త్వంలో మండల స్థాయి బూత్ కమిటీలను,మండల స్థాయి కమిటీలను ప్రోత్సహించడానికి కొన్ని ప్రణాళిక లను సిద్ధం చేసుకున్నారు. ఈ సందర్భంగా సిటీ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు విష్ణు ప్రీతం రెడ్డి మాట్లాడుతూ షర్మిల నియామకంపై అవాకులు పేలుతున్న మంత్రి గుడివాడ అమ ర్నాథ్ ఒక లేడీ పార్టీకి ఒక కొత్త లేడీ అధ్యక్షురాలు వచ్చారని అన్నారు. లేడీ పార్టీ అని మాట్లాడే అమర్నాథ్ ఒకసారి ఆలోచించుకోవాలి, చరిత్ర కలిగిన మా పార్టీ గురించా మీరు మాట్లాడేది. వైఎస్ఆర్పిపి ఇంకొక నాయకుడు మాట్లాడుతూ కీర్తిశేషులు అయినటువంటి పార్టీ అన్నారు, కానీ మీరు కూడా గుర్తుపెట్టుకోవాలి ఈ పార్టీకి చావు లేదు మా పార్టీకి షర్మిల రావడంతో కొత్త భవిష్యత్ రాబోతుంది అన్నారు. ఇప్పటికే మా పార్టీ యొక్క గతంలో ఉన్న నాయకులు, మా టచ్ లోకి వస్తున్నారు కాబట్టి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జాగ్రత్తగా మసులుకోని పక్షంలో రాబోయే రోజుల్లో మీ పార్టీకి 10 లేదా 12 సీట్లు కూడా రావు అని అన్నారు.. కార్యక్రమంలో పాల్గొన్నవారు. పీసీసీ రాష్ట్ర కార్యదర్శి చీకటి చార్లెస్, పిసిసి డెలిగేట్ పొట్టిపాటి చంద్రశేఖర్ రెడ్డి, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు శ్యామలమ్మ, హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్యక్షులు పాలగిరి శివ, ఎస్సీ సెల్ జిల్లా నాయకులు ఆనంద్, ఎన్ ఎస్ యు ఐ సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఏపీసీసీ అధ్యక్ష పదవికి వై.ఎస్.షర్మిల వన్నె తీసుకొస్తారు

– కాంగ్రెస్ నాయకులు బుక్యా రాజశేఖర్ నాయక్ కితాబు



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** ఏపీసీసీ అధ్యక్ష పదవికి వై.ఎస్.షర్మిల వన్నె తీసుకొస్తారని అన్నమయ్య జిల్లా, మదనపల్లి పట్టణానికి చెందిన బుక్యా రాజశేఖర్ నాయక్ కితాబునిచ్చారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా స్వర్గీయ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి సుపరి పాలన అందిం చారన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధిలో వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిది ప్రత్యేక స్థానమని కొనియాడారు. ఆయన రాజకీయ వార సత్వాన్ని పునికిపుచ్చుకొని ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా ఆయన కుమార్తె వై.ఎస్.షర్మిల బాధ్యతలు చేపట్టడం శు భసూచక మన్నారు. ఈ పదవికి వై.ఎస్ షర్మిల తగిన వ్యక్తి అన్నారు. మాజీ ఏపిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు,ప్రస్తుత అధ్యక్షురాలు వై.ఎస్.షర్మిలల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ బలమైన రాజకీయ ప్రత్యామ్నాయ శక్తిగా ఎదుగుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. షర్మిల రాకతో ఇతర పార్టీల నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సుముఖత చూపుతున్నారన్నారు. త్వరలో జరుగబోవు సార్వత్రిక ఎన్నికల్లో ఏపీతోపాటు దేశవ్యాప్తంగా హస్తం ప్రభంజనం సృష్టించడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## మిద్దె పైనుంచి పడి మహిళకు తీవ్ర గాయాలు



**మదనపల్లి క్రైమ్ మేజర్ న్యూస్ :** భవన నిర్మాణం పనులు చేస్తున్న ఓ మహిళ ప్రమాదవశాత్తుమిది మెట్లపై నుంచి కిందపడింది. బుధవారం మదనపల్లి పట్టణంలో జరిగిన ఘటనపై బాధితురాలు కుటుంబ సభ్యులు రెండవ పట్టణ పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. స్థానిక బికేపల్లి కాలనీలో కాపురం ఉంటున్న మల్లికార్జున భార్య రేణుకమ్మ (45) తన నూతన ఇంటి నిర్మాణం పనులు పనుల్లో ఉండగా, మధ్యాహ్నం మెట్లు దిగే సమయంలో ప్రమాదవశాత్తు కాలుజారి కిందపడి తీవ్రంగా గాయపడి అప స్మారకస్థితికి చేరుకుంది. సహచరుల సాయంతో కుటుంబీకులు వెంటనే ఆమెను చికిత్స నిమిత్తం జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు పరీక్షించి ఆమెకు మెరుగైన వైద్యం అందించారు. అయినా ఆమె ఆరోగ్యం కుదుట పడకపోవడంతో మెరుగైన వైద్యం కోసం వెంటనే తిరుపతి రుయా ఆసుపత్రికి వెళ్లాలని డాక్టర్లు సూచించడంతో కుటుంబీకులు వెంటనే ఆమెను తిరుపతి రుయా ఆస్పత్రికి తరలించారు. ఘటన పై రెండవ పట్టణ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకటసుబ్బయ్య తెలిపారు.

## కులగణన సర్వే నిష్పక్షపాతంగా నిర్వహించండి... ఏవో ఆనంద్ కుమార్

**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్ :** తంబళ్లపల్లె మండలంలోని 21 పంచాయతీలలో కులగణన అధికార యంత్రాంగం నిష్పక్షపాతంగా నిర్వహించాలని మండల అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ ఆనంద్ కుమార్ ఆదేశించారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో కుల గణన పై కార్యదర్శిలు, సచివాలయ సిబ్బంది తో ఆయన సమీక్ష నిర్వహించారు. పంచాయతీలలోని ప్రతి గ్రామంలో ప్రతి గడపలో ఈనెల 19వతేది నుండి 28వ తేదీ వరకు ముమ్మరంగా సర్వే నిర్వ హించాలన్నారు. కుల గణన సర్వే లో ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే తమదృష్టికితెస్తేపరిష్కారానికికృషిచేస్తామన్నారు. ఈకార్యక్రమంలో మండలం లోని పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీకృష్ణదేవరాయల 533వ జయంతి

శ్రీకృష్ణదేవరాయలు గొప్ప పరిపాలనాధ్యక్షుడు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అంజాద్ భాష





**కడప, మేజర్ న్యూస్ :** శ్రీకృష్ణదేవరాయలు గొప్ప పరిపాలనాధ్యక్షుడని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి,మైనార్టీ సంక్షేమ శాఖ మాత్యులు అంజాద్ భాష కొని యాడారు. బుధవారం స్థానిక నగరంలోని శ్రీకృష్ణదేవరాయ సర్కిల్ (కృష్ణ థియేటర్) వద్ద నూతనంగా ఏర్పాటుచేసిన శ్రీకృష్ణదేవరాయల కాంస్య విగ్రహం వద్ద జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీకృష్ణదేవరాయల విగ్రహానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అంజాద్ భాష పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి అంజాద్ భాష మాట్లాడుతూ శ్రీకృష్ణదేవరాయల 533 వ జయంతిని పురస్కరించుకొనిఆయనకు ఘన నివాళ ర్పించడం జరిగిందన్నారు. దక్షిణ భారతదేశ చరిత్రలో మధ్యయుగ రాజుల్లో శ్రీకృష్ణదేవరాయలు మహా కీర్తి శాలిని పేర్కొన్నారు. ఆయన పరిపాలనలో పేద బడుగు బలహీన వర్గాల వారికి పూర్తిస్థాయిలో న్యాయం చేస్తూ మంచి పరిపాలకుడిగా పేరు తెచ్చుకున్నారన్నారు. అలాంటి రాజనీతిజ్ఞుడు, సాహితీ సమరాంగణ సార్వభౌముడు తెలుగు భాష కోసం పాటుపడటం మనకెంతో గర్వ కారణమన్నారు. అంతే కాకుండా తన పరిపాల నలో వ్యవసాయానికి ప్రథమ ప్రాధాన్యత ఇచ్చి చెరువులు, కుంటలను తవ్వించడం, గొలుసుకట్టు కాల్వల నిర్మాణం ద్వారా వ్యవసాయాన్ని ప్రోత్స హించి దక్షిణ భారత దేశంలో కరువు లేకుండా చేసి దేశవ్యాప్తంగా ప్రపంచ చరిత్రలో ఖ్యాతి గడించార న్నారు. శ్రీ కృష్ణ దేవరాయలు అనేక రకాలుగా ప్రజలకు సేవలంచింది ఆదర్శంగా నిలిచిన ధీరుడన్నారు. తెలుగు ఖ్యాతిని దేశ వ్యాప్తంగా



కాకుండా ప్రపంచవ్యాప్తంగా కూడా వ్యాపింప చేసిన ఉన్నతమైన వ్యక్తి అని అన్నారు. అదేవిధంగా దేశభాషలందు తెలుగు లెస్స అని చాటి చెప్పిన మహానుభావుడనిఅన్నారు. రాయలసీమను రతనాల సీమగా మార్చిన తెలుగు ప్రజల గుండెల్లో శాశ్వత స్థానం సంపాదించారన్నారు. ఆయన పరిపాలనలో ప్రజలందరూ సుఖశాంతు లతో మెలిగారన్నారు. శ్రీకృష్ణదేవరాయల సేవలను స్మరించుకుంటూ మనమంతా ఆయన అడుగుజాడల్లో నడవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి,కడప మేయర్ సురేష్ బాబు, కడప డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి, సోషల్ వెల్ఫేర్ చైర్మన్ పులి సునీల్ కుమార్, గిడ్డంగుల చైర్మన్ కరిముల్లా, ప్రముఖ నాయకులు దుర్గాప్రసాద్, అమరప్ప, నారాయణ స్వామి,రాము, సత్య, తోట కృష్ణ, దాసరి శివ, పత్తి రాజేశ్వరి, శివ కేశవ, బండి బాబు, రామకృష్ణ ,సుబ్బయ్య, వెంకటేశ్వర్లు, తేజ,కార్పొరేటర్లు, కోఆప్షన్ మెంబర్లు,నాయకులు, పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాలలో త్వరితగతిన కనీస సౌకర్యాలు కల్పించాలి

జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్





**అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్ :** జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో త్వరితగతిన కనీస సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్, సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్, జిల్లాలోని పోలింగ్ కేంద్రాలలో కనీస సౌకర్యాలపై తహసిల్దార్ లు, ఎంపిడిఓలతో వీడియో కాన్ఫరెన్స్, నిర్వహిం చారు. ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో మొత్తం 1607 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని ఈ నెల 26 వ తేదీ లోపల అన్ని పోలింగ్ కేంద్రాలలో కనీస సౌకర్యాలు కల్పిం చాలన్నారు. ఇందులో ముఖ్యంగా ర్యాంపులు, టాయిలెట్స్ త్రాగునీరు, నీటి వసతితో కూడిన మరుగుదొడ్లు, ఫర్నిచర్, విద్యుత్ సౌకర్యం, లైటింగ్ వంటి అన్ని వసతులు తప్పనిసరిగా ఉండాల న్నారు. 70 పోలింగ్ కేంద్రాలలో కరెంట్ సదుపా యం లేదని వెంటనే వీటికి కరెంట్ కనెక్షన్ ఇవ్వాలని ఏపీఎస్పీడీసీఎల్ అధికారులకు సూచిం చారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో తప్పకుండా 3 పిన్ సాకెట్ ఉండాలన్నారు. పోలింగ్ స్టేషన్ కు స్లాబు, ఫ్లోరింగ్ తప్పకుండా ఉండాలనిపోలింగ్ కేంద్రాలకు పోలింగ్ కేంద్రం నెంబర్లు పెయింటింగ్ చేయించా లన్నారు. సెక్టోరల్ అధికారులు పోలింగ్ కేంద్రాల లో కనీస సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించి అన్ని వసతులు ఉండేటట్లు చూడాలన్నారు. నియోజక వర్గాలలో ఈవీఎంల వినియోగంపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాల న్నారు. ఎన్నికల నిర్వహణ సంబంధించి ప్రతి అంశాన్ని సంబంధిత అధికారులు సీరియస్ గా తీసుకొని పనులు చేపట్టాలని ఇందులో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఎన్నికలకు సంబంధించి వివిధ అంశాలపై కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్, ఆర్డీఓలు రాయచోటి,మదనపల్లె, రాజంపేట, రంగస్వామి, మురళి, రామకృష్ణారెడ్డి, డీఈఓ పురుషోత్తం,తహశీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

# నిరంకుశ నిర్బంధాలతో ఉద్యమాలు ఆపలేరు



**లక్కిరెడ్డిపల్లి మేజర్‌న్యూస్ :** నిరంకుశ నిర్బంధాలతో ఉద్యమాలను, పోరాటాలను ప్రభుత్వం ఆపలేరని సిఐటియు జిల్లా ట్రెజరర్ హరీ శర్మ పేర్కొన్నారు. లక్కిరెడ్డిపల్లి మహిళా శిశు సంక్షేమ ప్రాజెక్టు కార్యాలయం వద్ద అంగన్వాడీలు చేపట్టిన 37వ రోజు సమ్మె కార్యక్ర మానికి సిఐటియు జిల్లా ట్రెజరర్ హరిశర్మ అంగన్వాడి జిల్లా గౌరవ అధ్యక్షులు శ్రీనివాసలు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐక్యంగా సిఐటియు ఏఐటిసి సంఘాలు కలుపుకొని ప్రతి రోజూ నిరవధిక నిరాహార దీక్షలు కొనసాగిస్తామని ఉద్యమాన్ని మరింత ఉధృతంగా సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్తామన్నారు. సమ్మె ప్రారంభం నుండి ప్రభుత్వం పైన నాలుగు విజయాలు సాధించామని సమ్మె నోటీసు ఇచ్చిన రోజు నుండి ప్రభుత్వం అంగన్వాడీలపై అస్మా ప్రయోగి స్తామని ,ఉద్యోగులు తొలగిస్తామని జిల్లా కలెక్టర్లతో నోటీసులు ఇచ్చి వైఫల్యం చెందిందని సచివాలయ సిబ్బంది మహిళా పోలీసులు, తాసిల్దారు అంగన్వాడీ సెంటర్ తాళాలు పగలగొట్టి పని చేయిస్తామని చెప్పి వారు సాధించింది ఏమీలేదని సెంటర్లలో ఉయ్యాల లూగుతూ సెల్ ఫోన్లో వీడియోలు చూస్తూ వారు చేసింది ఏమీ లేదన్నారు. గుడ్డి ప్రభుత్వానికి కుంటి ప్రభుత్వానికి చెవిటి ప్రభుత్వానికి అంగన్వాడీల సమస్యలు పట్టడం లేదని అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధ్యక్షురాలు సుకుమారి,కార్యదర్శి ఓబులమ్మ, సెక్టార్ లీడర్లు రామాపురం లక్కిరెడ్డిపల్లి గాలివీడు మండలాల అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు